నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | ఫిబ్రవరి 09, 2024 | www.navatelangana.com

క్రీడాకారునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన గోళ్ల మహేంద్ర గిరి ఢిల్లీలో జరిగే షూటింగ్ బాల్ వరల్డ్ కప్‌కి ఎంపిక అయ్యాడు. అతడు నిరుపేద కుటుంబానికి చెందడంతో సుమారుగా రూ.70 వేలు వరకు ఖర్చు అవుతున్నది.14వార్డు కౌన్సిలర్ రామకృష్ణను సంప్రదించగా వెంటనే స్పందించిన అతను దాతల సహకారం తో రూ.39 వేలు సేకరించి గురువారం క్రీడాకారునికి అందజేశారు. క్రీడల్లో రాణించి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్, పందిరి నాగరాజు, కేశబోయిన నరేష్, షేక్ అబ్దుల్లా, రాజేంద్ర కిరణం రాజు, చిదళ్ళ శ్రీనివాస్, గిల్లేపల్లి సంతోష్, షేక్ అజారుద్దీన్, కోదాటి అనిల్, సురేష్,నర్సింగ్ బిక్షం, రవి పాల్గొన్నారు.

రేపు హరివిల్లు కవితా సంపుటి ఆవిష్కరణ

నవతెలంగాణ- నల్గొండ టౌన్

అలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ మరియు తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'హరివిల్లు' కవితా సంపుటి ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ గాన లహరి, అవార్డుల ప్రధానోత్సవం, ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ నిర్వహణలో హానరరీ డాక్టరేట్ అవార్డ్స్ ప్రధానోత్సవం ఈనెల 10న రవీంద్ర భారతి ఆడిటోరియం లో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు డా. ఆలూరి విల్సన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహితీ కళాసామాజిక సేవా రంగాలలో విశేష కృషి చేసిన ప్రముఖులకు రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, శత చిత్రాల నిర్మాత, తుమ్మలపల్లి రామ సత్య నారాయణ, పూర్వ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, మా సభ్యులు, నటులు మాణిక్ తేజ, సినీ నటి ప్రీతి నిగమ్ చేత అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అనుభవం, గుర్తింపు ఉన్న ప్రతిభా వంతులు, కళా కారులు, సంఘ సేవకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



కేరళ ప్రభుత్వంపై ...
కేంద్రం నిరంకుశ ధోరణి మానుకోవాలి

- సీఐటీయూజాతీయ కౌన్సిల్ సభ్యులు తుమ్మల వీరారెడ్డి,
- సంఘీభావ ర్యాలీ

నవ తెలంగాణ- నల్లగొండ టౌన్

కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తోన్న నిరంకుశ ధోరణిని మానుకోవాలని ,సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.గురువారం సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రంలో నెహ్రూగంజి హమాలీ ఆఫీసు నుండి తులసీ నగర్ ,పెదగడియారం, మైసయ్య సర్కిల్, ప్రకాశం బజార్ , ఎగ్బాల్ మినార్, అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం పై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. కేరళలో విపత్తులు, కష్టకాలంలో కూడా సహాయం చేయకుండా కేంద్రం మొండి చేయి చూపిందన్నారు. కేరళ ప్రభుత్వం ఆదాయం ఉత్పత్తిలో ముందంజలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సంక్షోభం ఏర్పడిందన్నారు. 2021- 22 లో కేరళ రుణ పరిమితి తగ్గించిందన్నారు. జీఎస్టీ వంటి ఆదాయ వనర్లను తగ్గించిందన్నారు. ప్రతిపక్ష నేతలపై ఈడి ,సిబిఐ ,ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్లను ఉపయోగిస్తున్నదన్నారు. ప్రభుత్వ వ్యవహారాలలో గవర్నర్ జోక్యం చేసుకొని మితిమీరి వ్యవహరించడం ప్రభుత్వ పని విధానం పై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం విద్వేశ పూరిత వైఖరి అవలంబించడం సరికాదని ,ఇది మేధావులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆవురేష్ మారయ్య ,కోశాధికారి నాగరాజు, బక్కయ్య, వీరబాబు ,వెంకన్న, నాగరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి ప్రాక్టికల్ విధులకు వచ్చిన లెక్చరర్

- కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-దేవరకొండ

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫిజిక్స్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. మొదటి బ్యాచ్ అనంతరం మధ్యాహ్నం భోజనం సమయంలో మద్యం సేవించి వచ్చిన ఫిజిక్స్ ప్రాక్టికల్ ఎగ్జామినార్‌ను కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య గుర్తించి విధుల నుండి తొలగించారు. ఆయన ప్రత్యామ్నాయంగా మరో లెక్చరర్‌ను ఏర్పాటు చేసి ప్రాక్టికల్ పరీక్షను కొనసాగించారు. విద్యార్థి సంఘాలు కళాశాలకు చేరుకొని మద్యం సేవించిన అధికారిని తొలిగించాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ జరిగిన విషయం ఉన్నత అధికారులుకు సమాచారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్., వంగూరి వెంకటేశ్వర్లు, సిరాజకాను, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

ఇంటర్ ప్రాక్టికల్లో మద్యం సేవించి విధులకు హాజరైన లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్ ప్రాక్టికల్ పరీక్షకు ఎగ్జామినర్‌గా వచ్చి ,మధ్యాహ్నం మద్యం సేవించి ప్రాక్టికల్ పరీక్షలు గంట ఆలస్యంగా నిర్వహించే, విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసిన ఎగ్జామినర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు .

సాగర్‌ను సందర్శించిన విశ్వవిద్యాలయ స్కాలర్స్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మహాయాన బౌద్ధ నిలయమైన చారిత్రక ప్రాముఖ్యత కలిగిన నాగార్జునసాగర్‌ను గురువారం సోమయ్య విశ్వవిద్యాలయ స్కాలర్స్ రాష్ట్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో సందర్శించారు. రాష్ట్రంలోని బౌద్ధ శిల్పాలపై పరిశోధన పర్యటనలో భాగంగా ఫణిగిరి, గాజులబండ మొదలగు బౌద్ధ ప్రాంతాలను సందర్శించి బుధవారం నాగార్జునసాగర్ చేరుకున్నారు. గురువారం నాడు అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టును సందర్శించి అధ్యయనం చేశారు. అనంతరం వీరు నాగార్జునకొండ మ్యూజియంను సందర్శించారు. వీరితోపాటు రాష్ట్ర పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభ చారి ,స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



పల్లెల్లో భూగర్భ జలాల లభ్యత కష్టతరంగా మారింది.. వేసవి సమీపించకముందే రోజు రోజుకూ నీటి వనరులు తగ్గిపోతున్నాయి.. చెరువులు, కుంటలు నెర్రెలు పట్టాయి. బోరు బావుల నుంచి నీరు తగ్గి ఆగి ఆగి పోస్తున్నాయి.. నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయి.. దీంతో పల్లెల్లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. భూగర్భ జలాలు గతేడాదితో పోల్చితే 4.22 మీటర్ల లోతులోకి పడిపోగా, గత నెలతో పోల్చితే 2.17 మీటర్ల లోతులోకి వెళ్లాయి.

పల్లెల్లో.. ప్రమాదఘంటికలు

- పాతాలానికి చేరిన భూగర్భ జలాలు
- అడుగంటిన చెరువులు
- ఎండిపోతున్న పొలాలు
- ఆందోళనలో అన్నదాతలు

నవతెలంగాణ -పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర మండల పరిధిలోని బట్టుగూడెం, చలకుర్తి, పర్వేదుల, వెలమగూడెం, సంగారం, తుంగతుర్తి, నాయినవాని కుంట, పెదవూర, ఉట్లపల్లి, పులిచర్ల పొల్తీ తండాల్లో 40.05 మీటర్ల లోతులోకి జలమట్టం పడిపోయింది. వ్యవసాయ బోరు బావులు వట్టిపోతుండగా, తాగునీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చుతోంది. ఇప్పటికే చాలాచోట్ల పంటపొలాలు నెర్రెలు బారాయి. ఈసారి పశువుల మేతకు కూడా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉంది.

అడుగంటిన నీటి వనరులు

వరుస కరువుకాటకాలతో నీటివనరులు అడుగంటాయి. సాగు నీరు కాదు కదా.. తాగునీరు సైతం దొరకని పరిస్థితి నెలకొంది. జిల్లా వ్యాప్తంగా లక్షకుపైగా బోరుబావులు ఉండగా, పెద్దవూర మండలంలోనే ఇప్పటికే 70 శాతం బోర్లు మూలన పడ్డాయి. జిల్లా వ్యాప్తంగా 2,860 చెరువులు, కుంటలు ఉండగా ఒకటి రెండింటిలో కొద్దిపాటి నీరు తప్ప ఎందులోనూ లేదు.

మండలంలో 752.65హెక్టర్ల వరి సాగు

పెద్దవూర మండలంలో వెల్మగూడెం, పెద్దవూర చెరువులకింద 96 హెక్టార్లు, బసిరెడ్డి చెరువు కింద 34, సంగారం చెరువు కింద 91, తెప్పల మడుగు చెరువు కింద 15, చింతపల్లి 35, పర్వేదుల చెరువు కింద 22, అదేవిధంగా చలకుర్తి ఎత్తిపోతల కింద 90, నాయినవాని కుంట, తుంగతుర్తి చెరువుల కింద 42హెక్టార్లలో వరి పంట సాగైంది. పెద్దవూర, పోతునూరు శిరసనగండ్ల చెరువుల్లో మాత్రమే కొద్ది పాటి నీళ్లు ఉన్నాయి. మిగతా చెరువుల్లో చుక్క నీరు లేదు. పెద్దవూర పెద్దవాగు పూర్తిగా ఎండిపోయింది. ఇప్పటికే చాలా వరకు పొలాలు నీళ్ల లేక ఎండి పోతున్నాయి. ఫలితంగా రైతులకు పెట్టుబడి సైతం చేతికందని పరిస్థితి నెలకొంది.

గత సవత్సరం కంటే ఎక్కువ..

గత సంవత్సరం ఫిబ్రవరిలో 4.23మీటర్ల లోతుకు భూగర్భజలాలు పడిపోగా, ఈసారి 4.43 మీటర్ల లోతులోకి నీటి మట్టాలు పడిపోయాయి. వ్యవసాయంలో రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశాలున్నాయి. పంచాయతీ బోర్ల నుంచి కూడా నీరు రాకపోవడంతో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. సాగర్ జలాశయంలో డెడ్ స్టోరజీకి చేరుకుంది. దాంతో మిషన్ భగీరథ నీళు కూడా సక్రమంగా రావడం లేదు. వచ్చిన కొద్దిసేపు మాత్రమే వస్తున్నాయి. పరిస్థితి ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మేలో ఎలా ఉంటుందోనని జనం ఆందోళన చెందుతున్నారు. ఏఎంఆర్‌పి డిస్ట్రిబ్యూటర్ 8, 9 కాలువల ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

అరుతడి పంటలకు నీళ్లు విడుదల చేయాలి

పొల్తీ మంగ్లా నాయక్ (పొల్తీ తండా)



రెండెకరాలు వరి పంట సాగు చేశాను. పొట్ట దశలో ఉంది. బోర్లలో నీళ్ల రాక, చెరువులు ఎండిపోయి, భూగర్భజలాలు లేక పొలాలు వాడుబడుతున్నాయి. ఏఎంఆర్‌పీ 8, 9 డిస్ట్రిబ్యూటరీ కాలువలకు వారబంధి ప్రకారమైనా నీళు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి.

నేడు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్

టాప్రా ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూటిఎఫ్ భవన్ లో మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడుతున్నట్లు టాప్రా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

10,11తేదీల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర బాలికల కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 10, 11 తేదీల్లో నల్గొండలో జరిగే ఎస్ఎఫ్ఐ బాలికల కన్వెన్షన్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్ అన్నారు. గురువారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కన్వెన్షన్ కరపత్రాలు విడుదల చేసి మాట్లాడుతూ దేశంలో విద్యార్థినులు, మహిళలు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎన్ని నిర్భయ చట్టాలు వచ్చినా అధికార పార్టీలకు చుట్టాలుగా మారుతున్నాయే తప్ప విద్యార్థులకు మహిళలకు రక్షణ కల్పించలేక పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు దోసపాటి నవీన్ కావ్య, భవ్య, అంజలి, సునీత, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.



దళిత బంధు విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలి

- తక్షణమే గ్రౌండింగ్ ప్రారంభించాలి
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున

నవతెలంగాణ- నల్గొండ టౌన్

దళిత బంధు విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక క్లాక్‌టవర్ సెంటర్‌లో దళితబంధు లబ్దిదారులతో కలిసి అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దళిత బంధు పథకం కింద ఎంపిక చేసిన లబ్దిదారులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణలో ప్రక్రియ మొత్తం జరిగిందని విడుదల చేసే నిధులను ఫ్రీజింగ్ చేయడం సరికాదని వారన్నారు. నల్లగొండ నియోజకవర్గం లోని 1055 మందికి ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చారని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలి గౌరారం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 270 మంది ని దళిత బంధు పథకం కింద ఎంపిక చేశారని పేర్కొన్నారు.గ్రామ కార్యదర్శుల,ఎంపీడీవోల నల్లగొండ మునిసిపల్ అధికారుల సమక్షంలో ద్వారా లబ్దిదారుల ఎంపిక చేశారన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినందువలన యూవవిధిగా సాగాల్సిన గ్రౌండింగ్ ప్రక్రియ ఆగిపోయిందని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసి నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినదని అయినా దళిత బంధు నిధులను రీలిజ్ చేయలేదన్నారు.వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.దళిత బంధు పథకాన్ని కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లగా అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగారు.ఈ కార్యక్రమంలో బడుపుల శంకర్,అద్దంకి రవీందర్, గాదె నరసింహ, మామిడి రమేష్, పోతే పాక నవీన్, పిచ్చయ్య ,నాగయ్య బొల్లు రవీందర్, బొల్లెద్దు నాగయ్య, సైదులు, కిన్నెర అంజి,యన్నమల్ల వెంకటేశం, మైనం నాగేందర్ ,గోలి రమేష్ ,యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల

నవతెలంగాణ-శాలిగౌరారం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న తలపెట్టిన కార్మిక, గ్రామీణ బందును జయప్రదం చేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని బొల్లారం యాదగిరి స్మారక భవనంలో జరిగిన కార్మిక, కర్షక మండల సదస్సులో ఆమె మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం పదేండ్ల కాలంలో అనుసరించిన విధానాల మూలంగా దేశం దివాలా తీసిందన్నారు. ప్రజల సంపద అంబానీ, అధాని వంటి కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెట్టిందన్నారు. దేశానికి తిండి పెట్టే రైతాంగంపై అనేక భారాలు మోపిందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను బలవంతంగా భూముల నుండి వెళ్లగొట్టే ప్రయత్నం చేసిందని రైతాంగ ఉద్యమాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు చలకని మల్లయ్య మండల అధ్యక్షులు సైదుల శీను, కార్యదర్శి నూనె గట్టయ్య ,నాయకులు కల్లూరి లింగయ్య,డెంకాల లింగయ్య, గాధపాటి అరవింద్ ,దాసరి దేవచ్చితం, అన్నెబోయిన కిరణ్ పాల్గొన్నారు.


శాలిగౌరారం


నల్లగొండటౌన్

నల్లగొండటౌన్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల16న జరుగుతున్న కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. గురువారం సుమాంజలి, బాలాజీ, గౌతమి రైస్ మిల్లులో పనిచేస్తున్న వలస హమాలీ కార్మికులకు కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మికులు వ్యవసాయ కూలీలు రైతుల సమస్యల పరిష్కారంతోపాటు సామాన్య ప్రజలపై మోపుతున్న పన్నులు అధిక ధరలను నియంత్రించాలని కోరారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని , అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష్, హమాలీ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి సాగర్ల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు దొమ్మాటి సైదులు, సూరజ్, సంతోష్, ద్వారక్, అరవింద్ సియానంద్, తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు రైతులు వ్యవసాయ కూలీలు సమ్మెకు పిలుపునిచ్చాయి.16న జరిగే గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని సీఐటీయూ, రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గురువారం మండల కేంద్రంలోని పరిశ్రమలలో పలు ఆఫీసులలో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కోమండ్ల గురవయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరు కోటేష్ లు మాట్లాడుతూ బీజేపి మోడీ 10 సంవత్సరాల పాలనలో ప్రజలు కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేయడానికి బడ్జెట్లో నిధులు తగ్గించి పేదల కడుపు కొడుతుందన్నారు. ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను సిఐటియు నాయకులు తోటపల్లి బాల నారాయణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కుంచెం శేఖర్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మణికంఠ చంద్రశేఖర్, సీఐటీయూ నాయకులు చంద్రయ్య గుత్తా శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా ,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(సిఐటియ) ఆధ్వర్యంలో సమ్మె నోటీస్‌ను మండల పరిషత్ సూపరింటెండెంట్ మనోహర్, ఏపీవో స్వరూపారాణికి అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, జీపీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాంపల్లి శంకర్, మండలప్రధాన కార్యదర్శి ముంత వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మునుగోడు : కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల16న కార్మికుల సమ్మె , గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎర్ర గోపాల్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి ఎలా రావాలని ఎత్తుగడలో భాగంగా దేశంలో మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తోందన్నారు. సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మండల కమిటీ సభ్యులు చికూరి బిక్షం , సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జిల్లాపెల్లి యాదయ్య , ప్రజానాట్యమండలి మండల కమిటీ సభ్యులు పగిళ్ల యాదగిరి తదితరులు ఉన్నారు .

13న బహిరంగ సభను విజయవంతం చేయాలి

- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 13న నల్గొండలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, నియోజకవర్గ సమన్వయ కర్త ఆదర్శ్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో మిర్యాలగూడ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు రాష్ట్ర హక్కుల కోసం, కృష్ణా జలాలు, కేఆర్ఎంబీ పై వాస్తవాలు ప్రజలకు వివరించడమే టార్గెట్‌గా, కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధనే లక్ష్యంగా బీఆర్ఎస్ భారీ బహిరంగసభ ఫిబ్రవరి 13 న నిర్వహించనుందని తెలిపారు. ఈ సభకు నియోజకవర్గం వ్యాప్తంగా 15 వేల మందికి పైగా తరలి వెళ్ళాలి రావాలని పిలుపునిచ్చారు.. అనంతరం చలో నల్లగొండ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు తిప్పన విజయసింహ రెడ్డి, జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిట్టి బాబు నాయక్, పాక్స్ చైర్మెన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు గడగొజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మాజీ ఎంపిపి ఒగ్గు జానయ్య భోగవేల్లి వెంకటరమణ చౌదరి, చౌగాని బిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూనె శ్రీనుకు చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ -చిట్యాల టౌన్



మునిసిపాలిటీలోని మూడవ వార్డుకు చెందిన నూనె శ్రీను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి శ్రీను నివాసానికి వెళ్లి పరామర్శించారు. ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, పోషబోయిన నరసింహ, గంట శ్రీనివాస్ రెడ్డి, రేముడాల గట్టయ్య, నూనె నగేష్, గాలి లక్ష్మీనరసయ్య తదితరులు ఉన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుపరం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ నెల16న జరిగే దేశ వ్యాప్తంగా సమ్మె నోటీసును గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ అందజేసి మాట్లాడారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు.. కనీస వేతనాలు నిర్ణయించే విధానాన్ని నస్త్రి పలికిందన్నారు. దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పీల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, రాజ్యలక్ష్మి, అరుణాంజలి, అరుణ, రాణి ,దుర్గ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోతే

ఈ నెల 16న దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్ష క వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పారిశ్రామిక గ్రామీణ బందును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు సమ్మె పోస్టల్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ దేశంలో అధికారంలోకి వచ్చినంక కార్పొరేట్ కంపెనీలకు మేలు చేస్తుందన్నారు లేబర్ కోడ్ ని తెచ్చి పోరాడి సాధించిన చట్టాలను లేకుండా చేయాలని చూస్తుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షు లు చిట్యాల రవిచంద్ర బొమ్మగాని వెంకటేష్ కాంపాటి శ్రీను కాంపాటి నాగమణి నాగరాజు జై తిరుపతయ్య పరశు రాములు వీరారెడ్డి స్కైలాబ్ సైదులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్రశాసన చట్టం చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య

నవతెలంగాణ-నూతనకల్



దేశంలో ఉన్న 20 కోట్ల వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఆ సంఘ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి తిండి పెడుతూ సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలునిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో 31 లక్షల భూమి ఉందనిప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున ఇవ్వాల్సి ఉందన్నారు. లక్షలాదిమందిఇల్లు ఇల్లు స్థలాలు లేక ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నప్పటికీ పాలకులు పేదలకు ఇల్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ప్రజలకుఅనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చినకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ స్కీములను వెంటనే అమలు చేయాలని కోరారు. భూమిలేని పేదలందరికీ కూలి బంధు పథకం ద్వారా పది లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరిచి 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు. ఆహార భద్రత చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని కోరారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయడం లేదనిఆరోపించారు. దేశంలో రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. సామాజిక న్యాయం అమలు చేయాలని కోరారు.అందరికీ విద్య, ఉపాధి, కల్పించాలని కోరారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పనులు కల్పించి, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల అధీనంలో ఉన్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. సమాజంలో నూటికి 70 శాతం గా ఉన్న వ్యవసాయ కార్మికులు, పేద రైతులు పుట్టెడు కష్టంతో సంపదను సృష్టిస్తూ సమాజానికి భోజనం పెడుతున్న వీరికి విద్య వైద్యం కల్పించాలన్నారు.. దేశవ్యాప్తంగాకార్మికులు కర్షకులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సంవత్సరను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీఐటీయూ సీనియర్ నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులకు బుర్ర శ్రీనివాస్, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, వ్యకాస జిల్లా నాయకులుసోమపంగా జానయ్య బొజ్జ శ్రీను, ఆరే రామకృష్ణారెడ్డి, కడెం కుమార్, కల్లేపల్లి భాస్కర్, అంజపల్లి లక్ష్మయ్య, పులసరి వెంకట ముత్యం, పోలేపాక శ్రీను, బత్తుల తిరుమలేష్ ముత్తయ్య, కొల్లూరి బాబు, పాల్వాయి కవిత, జంపాల స్వరాజ్యం, శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రవి , శ్రీను, పరమేష్, చిత్రాల నారాయణ, బోనగిరి లింగయ్య, వల్లోజు రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌లు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయనమాట్లాడారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నాటికి మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని ,గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ నాయకులు లూటీ చేసి అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత వారిదేనన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు,మంత్రులు,కెసిఆర్ కుటుంబం తప్ప ఎవరు బాగుపడలేదని,ఒక్కొక్క ఎమ్మెల్యే వేలకోట్లు సంపాదించుకున్నారని అన్నారు.ఓటమిని జీవించుకోలేకనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని, ఇకనైనా అహంకారపూరిత మాటలు మానుకోకపోతే లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్ రావు,ఓరుగంటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పుల రాంబాబు,నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ రామడుగు నవీన్,నాయకులు కుంచాల ప్రవీణ్ రెడ్డి,మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్,అక్కినపల్లి నరేష్,గుగులోతు భాస్కర్, దేవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో వసతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి మెడికల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలలో, సబ్‌సెంటర్లలో మౌలిక వసతులు, అత్యవసరంగా కావాల్సిన పరికరాలు, కావలసిన వస్తువులను సమకూర్చాలని ఆపేశించారని, అందుకనుగుణంగా ప్రతిపాదనలు సత్వరమే సిద్ధం చేసి అందిచాలని కలెక్టర్ సూచించారు. పిహెచ్‌సీలలో మీటిం హల్, డాక్టర్లు, స్టాఫ్ నర్సులకు విశ్రాంతి రూములు, ఇమ్యునైజేషన్, వ్యాక్సిన్స్ నిల్వ ఉంచడానికి ఐఎల్‌ఆర్ రూమ్స్‌లను ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలోని పీహెచ్‌సీ, సబ్ సెంటర్‌లు మొత్తం 61 సెంటర్లకు ఉపాధి హామి కాంపోనెంట్ నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శారద, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, జిజియస్ సూపర్డెంట్ మురళి ధర్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు పీహెచ్సీ, సబ్ సెంటర్ల డాక్టర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

నవతెలంగాణ-అర్వపల్లి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఎంపీపీ మండా మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో పారిశుధ్య వారోత్సవాలను పురస్కరించుకొని చేపట్టిన పనులను వారు పరిశీలించారు. శుభ్రం చేయడం అందుబాటు మురికినీరు ఇంట్లో ఉండకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఎంపీ ఓ సందీప్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ నాయక్ ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఉన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు నడపబడుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యనికి తెలియజేయునది ఏమనగా ఎస్.సి. విద్యార్థిని/విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 2024-25 సంవత్సరానికి 1వ తరగతి (డే-స్కాలర్) 5వ తరగతి (రెసిడెన్సియల్) ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చేర్చుటకు ఆసక్తి గల పాఠశాలల యాజమాన్యం నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కే.దయానందరాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 15 వరకు చివరి తేదీని పేర్కొన్నారు.పూర్తి వివరాలకి జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి కార్యాలయము,రూం నెం.F3, మొదటి అంతస్తు, కలెక్టరేట్ భవన సముదాయం,యందు సంప్రదించాలని పేర్కొన్నారు.

తమ్మినేనిని పరామర్శించిన నాయకులు

నవతెలంగాణ-మునగాల



ఆరోగ్యం కుదుటపడి హైదరాబాద్ నుంచి ఇంటికి తిరిగి వచ్చిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను పలువురు పార్టీ నాయకులు పరామర్శించారు. గురువారం తమ్మినేని స్వగ్రా మమైన తెల్దారుపల్లికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా కోలుకొని తిరిగి ప్రజా తంత్ర ఉద్యమాల్లో కి రావాలని వారు కోరారు. తమ్మినేని పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కోదాడ పట్టణ కార్య దర్శి ఎం ముత్యాలు,కౌలుదారు సం ఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా, నాయకులు ఉసిరికాయల శ్రీనివాస్ ఉన్నారు.

గ్యాస్ నెంబర్ ఎంట్రీని పరిశీలించిన జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో రూ.500కి గ్యాస్ సబ్సిడీ సంబంధించి యాప్‌లో గ్యాస్ కన్జ్యూమర్ ఐడి నెంబర్ ఎంటర్ చేయడాన్ని గురువారం జెడ్పీ సీఈఓ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలు ఎంట్రీ చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాల పరిశీలన

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం గోడైన్‌లో జరుగుతున్న ఎఫ్ఎల్‌సీని ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంకతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిప్యాట్స్, బి.యులు, సీయులను పకడ్బందీగా ఎఫ్ఎల్‌సి చేపట్టాలని నిర్దేశించిన సమయానికి అందించాలని సబందిత ఇంజనీర్లు, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎస్పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ఈవిఎం గోదాం నందు పోలీస్‌లు పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో పంట రుణాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్‌డిఎం. సి.హెచ్. బాపూజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డీసీసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అధికారులు అర్హులైన రుణ లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. జిల్లాలో పామాయిల్ పంట సాగు చేసే రైతులకు పంట రుణాలు అందించాలని అలాగే జిల్లాలో 3600 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందని ఈ సందర్భంగా వివరించారు. త్వరలో అన్ని సెక్టార్ లలో పంట సాగు అనే అంశం పై రైతులు, బ్యాంకర్లతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఈ నెల 26 స్థానిక జూనియర్ కళాశాలలో ఫైనాన్స్ లిట్రాసి క్యాంప్ నిర్వహణ సందర్భంగా ,మార్చి 3న కలెక్టరేట్‌లో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో పంట రుణాల్లో 2614.67 లక్ష్యం కాగా 9 నెలల్లో ఇప్పటివరకు 2567.55 కోట్ల రుణాలు అందించామన్నారు. 98 శాతం వృద్ధి సాధించామన్నారు. వ్యవసాయ టర్మ్ లోన్స్ లక్ష్యం 1363.93 కోట్ల లక్ష్యం ఉండగా ఇప్పటివరకు 1416.43 కోట్ల రుణాలు అందించి 103.85 శాతం వృద్ధి సాధించామని పేర్కొన్నారు. మొత్తంగా వ్యవసాయరుణాల్లో 3978.6 కోట్లు లక్ష్యం కాగా 3983.98 కోట్ల రుణాలు ఇప్పటివరకు రైతాంగానికి అందించగా మొత్తంగా 100.14 శాతం వృద్ధి సాధించామన్నారు. అదేవిదంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు 457.47 కోట్ల లక్ష్యం కాగా ఇప్పటివరకు 802.2 కోట్ల రుణాలు అందచేసామని 175.36 శాతం వృద్ధి సాధించామని, ఇతర సెక్టార్ లలో 377.59 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు 1294.06 కోట్లతో రుణాలు అందించామని అన్నారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించే దిశగా 589.52 లక్ష్యం కాగా ఇప్పటివరకు 526.58 కోట్లలో రుణాలు అందజేసామని 89 శాతం వృద్ధిలో సాధించామని తెలిపారు. రుణాల మంజూరులో బ్యాంకులు ముందంజలో ఉన్నందుకు బ్యాంక్ అధికారులను అభినందించారు. అనంతరం 2024-25 సంవత్సరానికి నాబార్డ్ వార్షిక ప్రణాళిక బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ వైభవ్ వ్యాస్, ఎస్‌బిఐ ఎజిఎం. జ్యోతి, నాబార్డ్ జిఎం సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏజిఎం ఆశాలత, పీడీ కిరణ్ కుమార్, ఏడీఏ రామారావు నాయక్, జీఎం. పరిశ్రమలు తిరుపతయ్య, డీఈఓ అశోక్, సంక్షేమ అధికారులు జ్యోతి పద్మ మాధవ రెడ్డి, శంకర్ వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

29లోపు సీఎంఆర్ బియ్యం అందించాలి

ప్రభుత్వం నిర్దేశించిన ఈ నెల 29లోపు గడువులోపు 2022-23 సీఎంఆర్ అందించాలని సూర్యాపేట కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ వెంకటొరెడ్డితో కలిసి కస్టమ్ మిల్లింగ్ రైస్‌పై సివిల్ సప్లయ్ అధికారులు, మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ అందించడంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఈ నెల 29 వరకు ప్రభుత్వం గడువు విధించిందని, ఈ లోపు పెండింగ్ బియ్యం ఎఫ్‌సీఐకి అందించాలని సూచించారు. 2022-23 వానకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో 88శాతం సిఎంఆర్ లక్ష్యం అందుకున్నాయని, మరో 12శాతం మాత్రమే పెండింగ్ ఉన్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7 మిల్లుల్లో పెండింగ్ అధికంగా ఉన్నదని, వాటిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 29 నాటికి బియ్యం ఇవ్వని మిల్లులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డీఎస్ఓ మోహన్‌బాబు, సివిల్ సప్లయ్ మేనేజర్ రాంపతినాయక్, , మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమనర్సయ్య, మిల్లర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము కేరళలోని వామపక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వము పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరైంది కాదని, రాష్ట్రాల హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తుందని ఈ విషయం పై దేశ వ్యాప్తంగా ప్రజాస్వామిక వాధులందరు ముక్త కంఠంతో ఖండించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం స్థానిక వియన్ భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రం లో ని బిజేపి ప్రభుత్వము ప్రతి పక్ష ప్రభుత్వాలని ఏదోరకంగా ఇబ్బందుల పెట్టి అస్థిర పరిచేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు.విద్యాలయాలు, పరిపాలనలో జోక్యం చేసుకోవడం బిజేపి కి పరిపాటి అయిందన్నారు.కేరళ రాష్ట్ర గవర్నర్ బిజేపి కి పక్కా ఏజెంట్ గా పని చేస్తున్నాడని ఆయన విమర్శించారు. ఇది రాజ్యాంగ విరుద్ధం అని ఆయన అన్నారు. కేంద్రము చెప్పినట్లు వినక పోతే కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తుందన్నారు. ఈ విషయంపై దేశవ్యాప్తంగా మేధావులు, కవులు, ప్రజాస్వామ్యవాదులు స్పందించి బిజెపి మతతత్వ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కుటిల రాజకీయాలను మానుకోకపోతే బిజెపికి ప్రజలు సరైన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.

మండల కేంద్రంలో మౌలిక వసతులు కల్పించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నేరేడుచర్ల



పాలకీడు మండలంలో మౌలిక వసతుల కల్పన చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలం ఏర్పడి ఎనిమిదేండ్లు అవుతున్న ఒక్క ప్రభుత్వ కార్యాలయానికి సొంత భవనం లేదన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లాల నుండి నీరు రావడం లేదన్నారు. మండల కేంద్రాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చి తగిన ఆరోగ్య సిబ్బందిని నియమించి వైద్య సేవలు అందించాలన్నారు. మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్, వ్యవసాయ కార్యాలయం, అద్దె భవనాల్లో నడుస్తు న్నాయని, సరిగా వసతులు లేవన్నారు. మండలంలో పోడు భూములు సాగు చేస్తుంటున్న గిరిజన రైతాంగానికి హక్కు పత్రాలు ఇచ్చే విధంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేయాలని కోరారు.

21 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మల్లన్ననగర్ కాలనీలో తాండ్ర కోటేశ్వరరావు రేషన్ బియ్యం సేకరించి నిల్వ చేసినట్లు సమాచారం రావడంతో ఆయన ఇంటిపై దాడి చేసి 21 క్వింటాల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపారు .కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు బియ్యం నిల్వ చేయడం చట్ట విరుద్ధమన్నారు ఈటువంటి పనులకు పాల్పడితే శిక్షలు తప్పవని హెచ్చరించారు

అధికారుల బదిలీలకు రంగం సిద్ధం

- ఎన్నికల సంఘం ఆదేశాలతో బారీగా జరుగనున్న బదిలీలు
- మూడేండ్లుగా ఉన్న అధికారుల జాబితా సిద్ధం చేసిన జిల్లా యంత్రాగం
- జిల్లాలో త్వరలో జిల్లా అధికారుల బదిలీలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని కీలకమైన వివిధ ప్రభుత్వ విభాగాల్లో మూడేండ్లుగా పాతుకుపోయిన అధికారులు, ఉద్యోగుల బదిలీకి రంగం సిద్ధం చేశారు.పలు శాఖల అధికారులు సుమారు ఏండ్ల తరబడి ఒకే సీటులో ఉండడంతో విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారనే ఆరోపణలున్నాయి. దీనికి తోడు త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో మూడేళ్లుగా ఒకే స్థానంలో పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.ఇందుకు అనుగుణంగా బదిలీల మార్గదర్శకాలను విడుదల చేసింది.ఈ నెలలో బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.దీంతో జిల్లాలో మూడేండ్లుగా ఒకే సీటులో పాతుకుపోయిన అధికారులతో పాటు సొంత జిల్లాలో పనిచేస్తున్న అధికారులు,గతంలో జరిగిన ఎన్నికల్లో పలు ఆరోపణలు, ఫిర్యాదులు ఎదుర్కొన్న అధికారులు, జూన్‌లోగా ఉద్యోగ విరమణ చేయనున్న అధికారులు ఇలా పలు జాబితాలను సిద్ధం చేయడంపై ఉన్నతాధికారులు కసరత్తులు చేస్తున్నారు.జిల్లాలో సుమారు 40 మందికిపైగా కీలక అధికారులు బదిలీ కానున్నట్లు ఉద్యోగ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఇందుల్లో జిల్లా అధికారులు 16 మంది ఉన్నట్లు సమాచారం.

మూడేండుగా ఉన్న అధికారుల జాబితా సిద్ధం..

జిల్లాలో మూడేండ్లుగా కీలక పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్న అధికారుల జాబితాను ఉన్నతాధికారులు ఇప్పటికే ఇప్పటికే ప్రాథమికంగా జాబితాను రెడీ చేశారు. ఇందులో భాగంగా దీని పై పరిశీలన జరిపి ఉన్నతాధికారుల విచారణ అనంతరం తుది జాబితాను రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో రెవెన్యూ శాఖలో ఆర్‌డీవోలు, పంచాయతీ రాజ్‌శాఖలో డీఆర్‌డీవో, జెడ్పీ సిఈవో, డీఆర్‌డీఏ శాఖలో ఈజీఎస్ ఏపీడీ, వ్యవసాయ శాఖలో జిల్లా వ్యవసాయ అధికారి, బీసీ వెల్ఫేర్ శాఖలో డీబీసీడీవో, ఎబిసిడిఓ, స్టేట్ ఆడిట్ డిపార్ట్ మెంట్‌లో జిల్లా ఆడిట్ అధికారి, స్కూల్ ఎడ్యుకేషన్ శాఖలో డీఈవో, ఉపాధి కల్పనా శాఖలో డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అధికారిలు ఉన్నారు. ఉద్యానవన శాఖలో జిల్లా హార్టీకల్చర్ అధికారి, లీగల్ మెట్రోలాజీలో జిల్లా లీగల్ మెట్రోలాజీ అధికారి, మైన్స్ అండ్ జియోలాజీలో మైన్స్ అండ్ జియోలాజీ జిల్లా అధికారి, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో జిల్లా ప్లానింగ్ అధికారి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో డీపీఆర్‌ఈ, రోడ్స్ అండ్ బిల్డింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్అండ్‌బీ ఈఈ, డీఈలు, ఎస్‌సీ కార్పోరేషన్‌లో ఎస్‌సీ కార్పోరేషన్ ఈడీ, ఎస్‌సీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో డీఎస్‌సీడీఓ, జిల్లా స్పోర్ట్స్ అధికారి, సర్వే సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డు విభాగంలో ఎస్‌అండ్‌ఎల్‌ఆర్ ఏడీ ఈ జాబితాలో ఉన్నారు.

జిల్లాలో కీలక అధికారులు వీరే...

సొంత జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న కీలక అధికారుల ప్రాథమిక జాబితాను సైతం ఉన్నతాధికారులు రూపొందించారు. ఇందులో ప్రధానంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో డీఆర్‌డీఏ, ఈజీఎస్ ఏపీడీ, సహకార శాఖలో జిల్లా సహకార అధికారి, హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ విభాగంలో జిల్లా హార్టికల్చర్ అధికారి, ఎస్‌సీ కార్పొరేషన్‌లో ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా సంక్షేమ విభాగంలో డీడబ్ల్యూవోలు ఉన్నట్లు ప్రాథమికంగా జాబితా సిద్ధమైంది.

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు.

రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అధికారుల బదిలీలు నిర్వ హించడానికి ఉన్నతాధికారులు ప్రయత్నాలు జరుపుతున్నారు. జూన్‌లోగా పదవీ విరమణ చేయనున్న వారిని బదిలీ జాబితాలోకి తీసుకోవడం లేదు. నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఆర్‌డివోలు, తహశాల్దార్‌లు మినహా పెద్దగా బదిలీలు జరుగలేదు. ప్రస్తుత దఫాలో మునుపటితో పోలిస్తే పెద్దగా బదిలీలు ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు. గతంలో ఎన్నికల విధుల్లో అలసత్వం వహించిన అధికారులపై ఎన్నికల సంఘం క్రమ శిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తే అలాంటి వారికి మళ్లీ ఎన్నికల విధులు అప్పగించకుండా ఉండేందుకు కసరత్తులు చేస్తున్నారు. చర్యలు పెండింగ్‌లో ఉన్న అధికారులను సైతం ఎన్నికల విధులకు దూరంగా ఉంచడానికి యోచన చేస్తున్నారు. ఎలాంటి చర్యలకు సిఫార్సు చేయకుండా కేవలం బదిలీ చేయాలని సూచించిన వారిని మాత్రం బదిలీల పరిధిలోకి తీసుకున్నారని అభిప్రాయాలున్నాయి. ఈ ప్రక్రియను ఇప్పటికే పూర్తి ఎన్నికల సంఘానికి నివేదిక అందించారు. అంతర్గత బదిలీలు, డిప్యూటేషన్లపై వచ్చిన వారిని వెనక్కి పంపడానికి సైతం అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఈవ్యవహారం ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

మధ్యాహ్నభోజన కార్మికులు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు యాకూబ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని సామాన్య ప్రజలపై , కార్మిక, కర్షక హక్కులపై దాడి చేస్తున్నదన్నారు. మాటలతో జాతీయత ఆచరణ విదేశీ జపం చేస్తున్నదని దేశానికి ఆర్థిక వనరులను సమకూర్చే ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడుదారులకు కారు చౌకగా అమ్మేస్తున్నదన్నారు, కార్మికులు సాధించుకున్న 24 చట్టాలను నాలుగుకోడులుగా విభజించిందన్నారు. ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ ,నాగమణి, నాగేంద్ర , సునంద ,చండీగ మంగమ్మ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు రహదారి నిబంధనలు పాటించాలి: డీఎస్పీ

నవతెలంగాణ-కోదాడరూరల్



వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు రహదారి నియమ నిబంధనలు పాటించాలని డిఎస్పి ప్రకాష్ అన్నారు. గురువారం పట్టణంలో ఆటో డ్రైవర్లకు 35వ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వారికి అవగాహన కల్పించారు. వాహనం నడిపే టప్పుడు సిగ్నల్ ను అతిక్రమిచొద్దన్నారు. రోడ్డు మీద పార్కింగ్ చేసేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాన్ని అతివేగంతో నడిపిన, మద్యం సేవించిన కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్సు తప్పనిసరిగా డ్రైవర్లు తమ వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ రాము, ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబు, పట్టణ ఎస్ఐలు రామాంజనేయులు, యాదవేందర్ రెడ్డి ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన



నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని వివిధ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు భువనగిరి యాప్, పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత కు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా జీఐ జెడ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. భువనగిరి యాప్‌కు సంబంధించి ముఖ్యంగా పౌర సేవలతో పాటుగా సెప్టిక్ ట్యాంక్లను ఖాళీ చేయించడానికి ప్రత్యేకమైన లింకును అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సంబంధించిన సెల్ ఫోన్ యందు యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధంగా తద్వారా ఏదైనా అవసరం ఏర్పడినప్పుడు అట్టి యాప్ ద్వారా ఫిర్యాదును నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ సిఐ ప్రతినిధులు, ఓం ప్రకాష్, అవినాష్, దోసపాటి శ్రీనివాస్, స్కూల్ ప్రిన్సిపల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అసెంబ్లీ సలహాకమిటీ మెంబర్‌గా బీర్ల నియామకం



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

తెలంగాణ శాసనసభ వ్యవహారాల సలహాకమిటీ మెంబర్‌గా ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ నియమించారు. వీరితో పాటు చైర్మెన్‌గా గడ్డం ప్రసాద్ మిగతా తొమ్మిది మందిని శాసనసభ వ్యవహారల సలహా కమిటీ సభ్యులుగా నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కని, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని, పొన్నం ప్రభాకర్ ని, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని, కడియం శ్రీహరిని, అక్బరుద్దీన్ ఓవైసీని, కునమనేని సాంబశివ రావ్ లను సభ్యులుగా నియమించారు. ఇందుకు గాను బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

16న గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయండి

- **అఖిలభారత వ్యకాస జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

నవతెలంగాణ-బీబీనగర్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి కుడలి వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ మండల కమిటీల ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తోందని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తేస్తూ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అందరికీ విద్య, వైద్యం, ఉపాధి, కల్పించాలని డిమాండ్స్ తో ఈనెల 16న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్,



సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కందడి దేవేందర్ రెడ్డి, బండారు శ్రీరాములు, మంద కిరణ్ కుమార్, పబ్బతి యాదగిరి, నోముల ఎల్లారెడ్డి, ఓవల్దాస్ మణికుమార్, గడ్డం వెంకటేష్, లావణ్య, లోకాదాస్ శ్రీధర్, శాంతి, ఎలమంద పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి:

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద మనువాద విధానాలకు వ్యతిరేకంగా, కార్పొరేషన్ శక్తులకు అనుకూలంగా అమలు చేస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ్మా పిలుపునిచ్చారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో సిపిఎం శాఖ సమావేశాని హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని పౌరులకు ఉన్న హక్కులను, రాజ్యాంగ విలువలను, మౌలిక సూత్రాలను తుంగలో తొక్కి మనువాద మతోన్మాద విధానాలను అమలు చేయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ దేశంలో విద్య వైద్యం ఉపాధి అందరికీ అందే పరిస్థితిలో లేదని వీటి సాధన కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, రాజ్యాంగ రక్షణ కోసం బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని నర్సింహ్మా పిలుపునిచ్చారు.అనంతరం నూతన సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా పత్తి బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి అందెల జ్యోతి అధ్యక్షత వహించగా ఇంకా సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి శాఖ సభ్యులు అందెల యాదయ్య, పగిళ్ల గంగారెడ్డి,బాతుక బిక్షపతి, కంజర్ల అశోక్, పగిళ్ల లావణ్య తదితరులు పాల్గొన్నారు.



కేరళపై మోడీ కక్ష పూరిత వైఖరి విడనాడాలి

నవతెలంగాణ-యాదగిరి గుట్ట

కేరళలోని వామపక్ష ప్రభుత్వం పట్ల మోడీ ప్రభుత్వ కక్ష్యపూరిత వైఖరి సరైంది కాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం విమర్శించారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోనీ దేవాలయ మెట్ల రింగ్ రోడ్డు సమీపంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కేరళ ప్రభుత్వానికి సంఘీభావంగా ఆల్ ఇండియా కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా ర్యాలీ తీసి అనంతరం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కేరళపై కక్ష కట్టి అక్కడి గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ చేత ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించిన ఎనిమిది బిల్లులకు ఆమోదం తెలపకుండా పెండింగ్లో పెట్టి ఆ రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని విమర్శించారు. ఆ రాష్ట్ర గవర్నర్‌ని మందలించాల్సిన కేంద్ర ప్రభుత్వం గవర్నర్‌ని సమర్థిస్తూ కేరళ ప్రభుత్వాన్ని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు, ప్రీమియర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పుప్పాల గణేష్ ప్రీమియర్ యూనియన్ నాయకులు చెక్క రమేష్, వెంకటయ్య, నగేష్,శ్రీను, రెడ్డి స్వామి,ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ డి ఉమర్, హమాలి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కంబాల స్వామి చుక్కల పెద్ద వెంకటయ్య, సీఐటీయూ నాయకులు వెంకటేష్ అనిల్ పాల్గొన్నారు.



కళాశాలను కొడంగల్‌కు తీసుకెళ్తె ఊరుకునేది లేదు

- **మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్ రెడ్డి**

నవతెలంగాణ-యాదగిరి గుట్ట

యాదాద్రి జిల్లాకు మంజూరైనా మెడికల్ కళాశాలను కొడంగల్‌కు తీసుకెళ్తె ఊరుకునేది లేదని ఆలేర్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం గుట్టలో ఆమే విలేఖరులతో మాట్లడూతూ యాదాద్రి ఆలయాన్ని 55ఏళ్ళ కాంగ్రెస్, టీడీపీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. గుట్ట అభివృద్ధి కోసం కేసీఆర్ తో గతప్రభుత్వంలో వైద్య కళాశాల మంజూరు చేయించామన్నారు. బీబీనగర్ లో ఎయిమ్స్ ఉన్నప్పటికి యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాలను తీసుకువచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ మెడికల్ కళాశాల కావాలంటే నిధులు కేటాయించి, నిధులు మంజూరు చేయాలి కానీ.. యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరైనా కళాశాలను తీసుకెళ్తె ఊరుకునేది లేదన్నారు. మార్చి1వ తేదీ వరకు వైద్య కళాశాల ఉంటుందని ప్రకటించకుంటే స్వయంగా రిలే నిరహార దీక్ష చేస్తామన్నారు.ఈ ప్రాంతం మీద ప్రేమ, చిత్త శుద్ధి ఉంటే వైద్య కళాశాల ఉండాలని కాంగ్రెస్ నాయకులు సైతం పట్టుపట్టాలన్నారు1వ తేదీన నిర్ణయం తీసుకొని, కార్యచరణ చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సుదగాని హరిశంకర్, పల్లేపాటి సత్యనారాయణ, కర్రే వెంకటయ్య, తోటకూరు అనురాధ, శంకరయ్య, పాపట్ల నరహరి, ఆరే యాదగిరి పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండాగే**

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. గురువారం ఆయన పోచంపల్లి మండలం పెద్దగూడెం గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణను పరిశీలించి తొమ్మిదవ తరగతి విద్యార్థులతో సబ్జెక్ట్ బుక్స్ చదివించారు. ప్రక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఆయాను పిల్లల బరువు, వారికిచ్చే ఆహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి నుండి గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని, కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి, పాత టైర్లు, ప్లాస్టిక్ బాటిల్స్, పాత కూలర్లు వంటి వాటిలో నిల్వ ఉన్న నీటిని ఖాళీ చేసి శుభ్రం చేయాలని తెలిపారు. నర్సరీలలో ఇంటింటి అవసరాల మొక్కలను పెంచాలని, మొక్కల ఎదుగుదలను పరిశీలించాలని, అవెన్యూ ప్లాంటేషన్లో మొక్కలకు వాటరింగ్ చేపట్టాలని తెలిపారు. త్రాగునీరు వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూడాలని, పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని, అలాగే నెలకు మూడు సార్లు ఓవర్ హెడ్ ట్యాంక్లను శుభ్రం చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కలిగించాలని, గ్రామ సభలు నిర్వహించి పారిశుద్య కార్మికులను సన్మానించాలని, అలాగే కుటుంబాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు, దురలవాట్ల వలన జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి, తహశీలుదారు వీరాబాయి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలేవి ?

- **నిర్లక్ష్యపు నీడలో వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి**

నవతెలంగాణ-ఆలేరుటౌన్



హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి ఆలేరు బైపాస్‌పై రోడ్డు ప్రమాదాల నివారణకు నిర్మాణ సంస్థ ఎల్ఎన్‌టీ తగు చర్యలు తీసుకోకపోవడంతో వాహనదారులు ప్రయాణించాలంటేనే బెబ్బేలు చెందుతున్నారు. ఆలేరు బైపాస్ కందిగడ్డ తండా వద్ద, మరియు పలుచోట్ల రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాల నివారణకు వాహనాల వేగ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇటీవలే హైదరాబాదు నుండి జనగాం వైపు వెళ్తున్న జనగామ ఆర్టీసీ డీపోకి చెందిన బస్సు, హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి కందిగడ్డ స్టేజి వద్ద అతివేగంతో వచ్చి డివైడర్‌ను ఢీకొట్టింది. అలాగే హైదరాబాదు నుండి జనగామ వైపు వెళ్తున్న టాటా మినీ బస్ (టీఎస్ 27 జెడ్ 0014) 40 మంది ప్రయాణికులతో వెళుతుండగా స్టేజి చౌరస్తా వద్ద డివైడర్ను ఢీకొట్టింది. తృటిలో 40 మంది ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. కందిగడ్డ తండా వద్ద ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారిపై పెట్రోల్ బంకుల వద్ద నుండి సూచిక బోర్డులు రెండు కిలోమీటర్ల ముందు నుండే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ హైవే జాతీయ రహదారి అథారిటీ అధికారులకు మాత్రం ఏమాత్రం స్పందించడం లేదు. వెంటనే ప్రమాదసూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

పేదవాడి కడుపు నింపడానికి అహర్నిశలు పనిచేస్తా

- **ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



పేదవాడి కడుపు నింపడానికి అహర్నిశలు కష్టపడి పని చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం, హైదరాబాద్ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను ఈనెల 11న కాంగ్రెస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలను అనుమతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు. గత ప్రభుత్వం యాదగిరిగుట్ట కొండ చుట్టూ రింగ్ రోడ్డు ఎత్తు పెంచడంతో స్థానికులు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కోల్పోయారని, స్థానికులకు తగిన విధంగా రింగ్ రోడ్డులో మార్పులు తీసుకొచ్చినట్లైతే స్థానికులకు ఉపాధి కల్పన, యాత్రికులకు తగు సౌకర్యాలు అందుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అహర్నిశలు శ్రమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులను ఎన్నోసార్లు కలిసి యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలు అనుమతి ఇవ్వాలని, దీనివలన పేదల ఆకలి కొంతవరకైనా తీరుతుందని యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ అన్నారు. 300 కుటుంబాలకు చెందిన ఆటో కార్మికుల ఆకలి తీరాలంటే కొండపైకి ఆటోలు అనుమతి ఒకటే మార్గమని గ్రహించి ఈనెల 11న ఆటోలు కొండపైకి మార్గమును సుగమం చేశారన్నారు. యాదగిరిగుట్ట టౌన్ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుండి ఆటోలు ఎక్కకపోవడంతో రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రెండు సంవత్సరాల నుండి అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తూ అనునిత్యం ఆదుకుంటున్న పేదల పెన్నిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వైటిడిఏ అధికారులతో మంత్రులతో ఆటో సమస్యను ముందుకు తీసుకెళ్లి 11వ తారీకు కొండపైకి ఎక్కిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపారు.

ఆలేరు అభివృద్ధికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధిక నిధులు కేటాయించాలని మాజీ సర్పంచ్ గుంటుక ప్రభాకర్ రెడ్డి గురువారం అన్నారు. అభివృద్ధిలో ఆలేరు వెనుకబాటుకు గురయిందని, విద్య, ఉపాధి, వైద్య పరిశ్రమల ఏర్పాటు జరగాలని చెప్పారు. 1988 పూర్వకాలంలో గ్రామ సర్పంచిగా ఆలేరు అభివృద్ధికి ఎంతో కృషిచేసిన వాళ్లను మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా, వార్డు కౌన్సిలర్లని కలుపుకొని చైర్మెన్ పనిచేయాలన్నారు. ఆలేరు ఎంపీపీగా మొట్టమొదటిసారిగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ స్వర్గీయ సుదగాని ఎట్టయ్యతో పాటు అప్పటి ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బొందుగుల నరసింహారెడ్డి వంటి వారితో అభివృద్ధి కొరకు నిధులు మంజూరుకు కొట్లాడి పని చేయించుకున్న సంగతి వివరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రం రామ్ కోటిరెడ్డి సహకారంతో ఏడు సంవత్సరాల పాటు (1981-88) సర్పంచ్‌గా పనిచేసిన గుంటుక ప్రభాకర్ రెడ్డి గుండ్లగూడం, సాయి గూడెం కలుపుకొని అభివృద్ధి కృషి చేసినట్లు పేర్కొన్నారు. అంతకు పూర్వం కట్టెగుముల యాకూబ్ రెడ్డి ఆలేరు సమితి అధ్యక్షులుగా ఉండగా, ఆయన భార్య శకుంతలా దేవి సర్పంచిగా 10 సంవత్సరాలపాటు పనిచేశారన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను భువనగిరి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టా మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తమ ప్రియతమ నాయకుడు కుంభ అనిల్ కుమార్ రెడ్డి నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు కలిగి రాజకీయ భవిష్యత్తులో అత్యంత పెద్ద పదవులు అందుకోవాలని కోరుకుంటూ బొమ్మాయిపల్లీ గ్రామంలోని హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొమ్మాయి పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి అనిల్ కుమార్ రెడ్డికి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ అధ్యక్షుడు బండి నరేష్, గంజి అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ దాసరి మధు, పార్వతి మల్లేశం, పార్వతి మల్లేష్, చింతల చినరాజ్, బండి గోపాల్, దాసరి మహేందర్, దాసరి అనిల్, దాసరి హరీష్, రాజేష్ పాల్గొన్నారు.



బీజేపీ విధానాలను వ్యతిరేకించాలి

- **సీఐటీయూ రాష్ట్ర నాయకులు కోటంరాజు**

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రాల హక్కులకు అడ్డుపడుతున్న కేంద్ర బీజేపీ విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కోటంరాజు అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఉన్న రైతు బజార్ వద్ద కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా నిరసనగా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంగా ఎన్నికైన కేరళ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తున్నదని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ప్రజల మధ్యన ఉంటూ సంక్షేమం కోసం పని చేస్తున్నదని కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన వాటాలు ఏ సంక్షేమ పథకానికి ఇవ్వడం లేదని పథకాలకు అడ్డుపడుతున్నదన్నారు. రాష్ట్రాలకు ఎలాంటి స్వతంత్ర హక్కులు లేకుండా చేస్తూ రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై దాడి చేస్తున్నదని రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి లేకుండా చేస్తున్నదని కేరళ కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయన్ చేస్తున్న నిరసనకు సీఐటీయూ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మోడీ నియంత్రితో విధానాలను ఖండించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ గొరిగే సోములు నాయకులు రాదారపు మల్లేశం, రామచందర్, వెంకటేశం, నరసింహ, ఆంజనేయులు పాల్గొన్నారు.

చిన్నారి, ఇద్దరు మహిళలపై వీధికుక్కల దాడి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో వీధికుక్కలు బీభత్సం సృష్టించాయి. కాలనీలోని ఇద్దరు మహిళలతో పాటు ఓ చిన్నారిపై ఒకేసారి దాడి చేసి గాయపరిచాయి.



అంగన్‌వాడీ టీచర్ ఉడుత నవత, పారిశుధ్య కార్మికురాలు అండాలు కాలికి కరవగా, జగదీశ్ కుమారుడు మూడు ఏండ్ల బాలుడు పూర్విక్‌రాంకు చేతిని గట్టిగా కరవడంతో గాయమైంది. క్షతగాత్రులను భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. కుక్కల స్వైరవిహారం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వెంటనే చర్యల చేపట్టాలన్నారు. గురువారం కౌన్సిలర్ ఈరపాక నరసింహనరసింహ, కుక్కలు, కోతుల విషయము రివ్యూ మీటింగ్‌లో ప్రస్తావించారు.

ఓటర్ల తుది తజాబితా విడుదల

నవతెలంగాణ-భువనగిరి రూరల్

జిల్లాకు సంబంధించిన భువనగిరి, ఆలేరు నియోజక వర్గాల తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి పురుషులు 1,08,598 మంది, మహిళలు 1,11,358 మంది, ఇతరులు 1, మొత్తం కలిపి 2 లక్షల 19 వేల 957మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలేరు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి పురుషులు 1,16,344 మంది, మహిళలు 1,17,497 మంది, ఇతరులు 19, మొత్తం కలిపి 2 లక్షల 33 వేల 860 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. రెండు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి పురుషులు 2,24,942 మంది, మహిళలు 2,28,855 మంది, ఇతరులు 20, మొత్తం 4 లక్షల 53 వేల 817 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

23వ వార్డులో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణ 23వ వార్డులో పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేస్ చిస్తీ ఆధ్వర్యంలో బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేస్ చిస్తి, కౌన్సిలర్ రేణుక ప్రదీప్ పాల్గొన్నారు. రానున్న రోజుల్లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉంటూ ఉన్నతమైన పదవులు పొందలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు గోపి బాబు, బర్రె నరేందర్, కసరబోయిన సాయి, దాసరి మధు, తోట మహేందర్, పట్నం వేణు, నువ్వుల రాజు, నక్కల జగదీష్, బర్రె క్రాంతి, ప్రభాకర్, పోచయ్య, గాయపాక స్వామి, గోపె రాజు, రేవంత్, సాయి బన్నీ పాల్గొన్నారు.

కాల్య స్వాతి ఆధ్వర్యంలో : ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా మహిళా టౌన్ ప్రెసిడెంట్ కాల్య స్వాతి సోమవారం మానసిక వికలాంగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ నిర్వహించారు. అదేవిధంగా భువనగిరి క్లబ్‌లో బ్రెడ్ డొనేషనేషన్ చేశారు. సేవాదళ్ ఆధ్వర్యంలో పండ్లు పులిహోర పండ్లు పంపిణి చేశారు.

టీమ్ కుంభం భువనగిరి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా టీమ్ కుంభం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భువనగిరి క్లబ్ ఆవరణలో సురుపంగ చందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ఇరపాక నర్సింహా, పడిగెల ప్రదీప్, వడిచర్ల కృష్ణ, కుక్కదువు సోమయ్య, చల్లగురుగుల రఘు బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు ఎండి. అవేజ్ చిస్తి, పాల్గొన్నారు.


ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ శెనిగాల సాయి ఆధ్వర్యంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఏరియా ఆసుపత్రి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ మెంబెర్ తాంగెల్లా పల్లి రవి కుమార్, పిట్టల బాలరాజ్. మునీర్, జలీల్, చందు పాల్గొన్నారు.

బీజేపీ నియంత వైఖరి విడనాడాలి

- **సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.పాషా**

నవతెలంగాణ-చౌటుప్పల్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేరళ ప్రభుత్వంపై విధిస్తున్న నియంత వైఖరిని విడనాడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.డి.పాషా డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై సీఐటీయు, సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కేరళకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను వెంటనే విడుదలచేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం 17 రాష్ట్రాలకు ఏ విధంగా అయితే నిధులు కేటాయిస్తున్నారో అదే విధంగా కేరళ ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి నిధులు కేటాయించి కార్మికులు, రైతులు, ప్రజలను ఆదుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యువిటీ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, రైతుసంఘం మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ధర్మయ్య, భవన నిర్మాణ కార్మికసంఘం మున్సిపల్ అధ్యక్షులు నెల్లికంటి నర్సింహా, యాదయ్య, అంజయ్య, పారిజాత, మల్లమ్మ, చంద్రమ్మ, దేవయ్య, మల్లయ్య, యాదగిరి, జ్యోతి పాల్గొన్నారు.

'కోమటిరెడ్డిపై అసత్య ఆరోపణలు సరికాదు'

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని నాగినేనిపల్లి గ్రామ సర్పంచ్ మంత్రి కోమటిరెడ్డిపై, తనపై అసత్య ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రవణ్ ప్రసాద్ రెడ్డి నాగినేనిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. సర్పంచ్ పదవి పూర్తయిన తర్వాత నూతనంగా నిర్మిస్తున్న అసంపూర్తి భవనాన్ని శిలాఫలకం బోర్డు పెట్టి ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మండల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసారని వచ్చిన ఫిర్యాదుతో అధికారులు ఆ భవనాన్ని సందర్శించి శిలాఫలకాన్ని కూల్చి వేశారని అనవసరంగా ఎంపీ కోమటిరెడ్డిపై తనపై మండల కాంగ్రెస్ నాయకులపైన అసత్య ఆరోపణలు చేసి ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, మురళి, శంకర్, అంజిరెడ్డి, స్వామి, చందు, యూసుఫ్ పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా మార్చాలి



చివ్వేంల: అన్ని గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చాలని సూర్యాపేట ఏసీఎల్బి ప్రియాంక అన్నారు. గురువారం ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా మండలంలోని ఐలాపురం గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. వారం రోజులలో అన్ని కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చాలని అధికారులను ఆదేశించారు. కొందరు గృహిణులను కలిసి చెత్త ట్రాక్టర్ ఎన్ని రోజులకు ఒకసారి చెత్త సేకరిస్తుందని,తడి-పొడి చెత్తను వేరు చేసి ఇచ్చుట గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఎంపిడిఓ లక్ష్మి,ఎంపీవో గోపి,గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ,ఏ ఎన్ ఎం విజయలక్ష్మి, ఆశా వర్కర్లు జ్యోతి లక్ష్మి,హేమలత ,గ్రామ పంచాయతి సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ ఇవ్వాలి

నవతెలంగాణ -చింతపల్లి



ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించి, పే స్కేల్ ఇవ్వాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తాలని, చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సానుకూలంగా స్పందించితక్షణమే సమస్యల పట్ల అసెంబ్లీలో ప్రస్తావిస్తానని, సంబంధిత మినిస్టర్లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు . విష్ణువర్ధన్ చారి యాదయ్య . రాములు. విష్ణుమూర్తి మహేందర్ చంద్రయ్య .వెంకటయ్య యాదమ్మ .వెంకటయ్య జ్యోతి .వెంకటయ్య చిలువేరు జంగయ్య కృష్ణవేణి పాల్గొన్నారు.



బెల్ట్ షాపులతో మహిళలపై పెరుగుతున్న నేరాలు

- మునుగోడు తరహాలో బెల్టు షాపులను ఎత్తేయాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విచ్చలవిడి మద్యంతో జిల్లాలో నేరాలు పెరిగిపోతు న్నాయని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం బెల్టు షాపులను ఎత్తివేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ యూటీఎఫ్ కార్యాలయంలో 'విచ్చలవిడి బెల్టు షాపులు-పెరుగుతున్న నేరాలు' అనే అంశంపై ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ నూతన ఆదాయ మార్గాలను సృష్టించాల్సిన పాలకులు మద్యంపై వచ్చే ఆదాయం ఆధారంగా ప్రభుత్వాలు నడపడం అనేది దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన విచ్చలవిడి బెల్ట్ షాపుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలపై ఆకృత్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో బెల్టు షాపులేని వ్యవస్థను అక్కడ ఎమ్మెల్యే తీసుకురావడం శుభ పరిణామన్నారు. మునుగోడు తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బెల్ట్ షాప్ నిషేధిత పాలసీని తీసుకొచ్చిఎత్తివేయాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెచ్ఎం అరుణకుమారి, నాగమణి, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సభ్యురాలు మట్టమ్మ, సీనియర్ నాయకురాలు గాద పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాలు నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు పూలమ్మ, శాంతమ్మ టౌన్ అధ్యక్షురాలు ఊర్మిళ, హుస్సేన్, కృష్ణవేణి, సరిత, మంగ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ -నల్గొండ టౌన్



రాబోయే ఐదు నెలలు అప్రమత్తంగా ఉంటూ త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ పట్టణంలోని పానగల్ లోని మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ సందర్శించి నీటి సరఫరా ప్రణాళిక గురించి తెలుసుకున్నారు.అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ ద్వారా సురక్షిత తాగు నీటి సరఫరా బల్క్ వాటర్ సరఫరా చేయాలని అన్నారు.ప్రతి రోజూ నీటి సరఫరా జరిగేలా ప్రణాళిక రూపొందించాలని చేయాలని అన్నారు. తాగు నీటి సమస్య పై ఎవ్వరూ ఫోన్ చేసిన సమస్య పరిష్కారం చేయాలని,లేనిచో చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,మిషన్ భగీరథ ఎస్.ఈ.వెంకటేశ్వర్లు, ఈఈవంశీ కృష్ణ, ఏఈ సంతోష్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి, ఏఈలు తాగు నీటి ఎద్దడి లేకుండా సమన్వయం తో పరిష్కరించు కోవాలన్నారు.

కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి



- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- నకిరేకల్

ఈనెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. కృష్ణా జలాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టాలని, అందుకు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పోరాడాలన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం చలో నల్గొండ కార్యక్రమం పోస్టర్ ను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, చెరుకు సుధాకర్, గుత్తా అమిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మి, తరాల బలరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు సిల్వర్ ప్రభాకర్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీపీ కార్యాలయంలో కుంభం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఎంపీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వము పేద ప్రజలకు నిరంతరము ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ భువనగిరి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గము గొప్ప అభివృద్ధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పాటుపడుతున్న అనిల్ అన్న సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నరాల వెంకట్ స్వామి, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మచ్చ నరసింహ, ఉపాధ్యక్షులు గుమ్మిడేల్లి రమేష్, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్, ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, ఎడ్ల శ్రీనివాస ,మండల ప్రధాన కార్యదర్శి ఉడుత కార్తీక్ ఫకీర్ కొండల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ఆదినారాయణ, బింగి బిక్షపతి, ఎంపీటీసీలు గడ్డమీది చంద్రకళ వీరస్వామి, పాశం శివానంద్, మాజీ సర్పంచ్లు నానంపద్మ కృష్ణ, తంగళ్ళపల్లికల్పన శ్రీనివాసాచారి, పిన్నం లతా రాజు, ఎల్లంల శాలిని జంగయ్య, ఉప సర్పంచ్లు మైలారం వెంకటేష్ విట్టల్ వెంకటేష్ బొలెపల్లి అశోక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా వందమంది రక్తదానం



నవతెలంగాణ-వలిగొండ రూరల్

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి 63వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా 100 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. భాస్కర్ మెడికల్ షాప్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి గరిసె రవి పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య నాయకులు గంగాపురం సతీష్ కుందారపు శివ భక్తిని సహదేవ్ కాసుల వెంకన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలం చీమల కొండూరు పరిధిలో ఉన్న శ్రీ సాయి వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డిలు మాట్లాడారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వారు పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు జీలుగు కవిత సతీష్ పవన్, ఎల్లంల శాలిని జంగయ్య, నానం పద్మ కృష్ణ, తంగళ్ళపల్లి కల్పన శ్రీనివాస చారీ, మట్ట శంకర్ బాబు,మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్, నుచ్చు నాగయ్య, ఎడ్ల శ్రీనివాస్, పిట్టల రజిత, బింగి బిక్షపతి, ఓరుగంటి ఆంజనేయులు, చిన్నం శ్రీనివాస్, మంగ ప్రవీణ్, మచ్చ పాండు, చుక్క స్వామి, సాల్వే ఉపేందర్, దయ్యాల శ్రీశైలం పిట్టల వెంకటేశం గిరీష్ లు పాల్గొన్నారు.

16 కార్మిక సమ్మె-గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ - చండూరు

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరుగుతున్న కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు.గురువారం గట్టుపల మండల కేంద్రంలో దేశవ్యాప్త కార్మిక సమ్మె - గ్రామీణ భారత్ బంద్ గోడ పోస్టర్ ను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మికులు వ్యవసాయ కూలీలు రైతుల సమస్యల పరిష్కారంతోపాటు సామాన్య ప్రజలపై మోపుతున్న పన్నులు అధిక ధరలను నియంత్రించాలని కోరారు. కనీస వేతనం 26,000 నిర్ణయం చేయాలని అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అధికారం కొచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగం, కార్మిక వ్యవసాయ కూలీల సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించలేదని వారన్నారు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు హామీని విస్మరించిందని . నేడు ఉద్యోగ కల్పనా పడిపోయిందని ఆయన అన్నారు.నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుడు నిజ వేతనాలు 20% తగ్గిపోయావానిఆయన అన్నారు.. ధరలను నియంత్రిస్తామని చేసిన వాగ్దానం అమలు కాకపోగా ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుండి 56% వరకు పెరిగాయని . పెట్రోల్ ఉత్పత్తులపై పన్నులు వాటాను 43 శాతానికి పెంచారని ఆయన అన్నారు.స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారికి బ్యాంక్ ఖాతాలో 15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారని . అందుకోసమే కార్మిక వర్గం ఫిబ్రవరి 16వ తారీఖున జరిగే దేశవ్యాప్త సమ్మెను గ్రామీణ బందును



జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, సిఐటియు నాయకులు కుక్కునూరు నాగేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు అచ్చిన శ్రీనివాస్,కర్నాటి వెంకటేశం,బొల్లెపల్లి పుల్లయ్య, బండారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కుంభం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బీబీనగర్

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. సందర్భంగా సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పేరు మీద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసినారు. అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి నాయకులు గడ్డం బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్, జిట్టా అమరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, బద్దం వాసుదేవరెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, బెండ ప్రవీణ్, సంజీవరెడ్డి, బాల్ రాజ్, జంగయ్య గౌడ్, ఉపేందర్, దేవి సింగ్, తదితరులు పాల్గొన్నారు.


పీఏసీఎస్ చైర్మెన్, వైస్‌చైర్మెన్లపై నెగ్గిన అవిశ్వాసం

- నూతన చైర్మెన్‌గా తేర మణిపాల్ రెడ్డి, వైస్ చైర్మెన్‌గా సపావత్ సీతారాములు నాయక్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పీఏసీఎస్ చైర్మెన్,వైస్ చైర్మెన్లపై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. చైర్మెన్,వైస్ చైర్మెన్లఏకపక్ష నిర్ణయాలు నచ్చక అదే పార్టీకి చెందిన మెజారిటీ డైరెక్టర్లు గత నెల 19న జిల్లా సహకార సంఘం అధికారికి





అవిశ్వాస తీర్మాన ప్రతులను అందజేసిన విషయం తెలిసిందే.గురువారం పీఏసీఎస్ సమావేశ మందిరంలో డీసీఓ కిరణ్ కుమార్ సమక్షంలో మొత్తం 13మంది డైరెక్టర్లకు గాను 11మంది డైరెక్టర్లు హాజరై అవిశ్వాసానికి అనుకూలంగా మద్దతు తెలపడంతో అవిశ్వాసం నెగ్గిందని,వారిని చైర్మెన్,వైస్ చైర్మెన్ పదవుల నుంచి తప్పిస్తున్నట్లు అధికారి తెలిపారు.నూతన పీఏసీఎస్ చైర్మెన్‌గా మండల కేంద్రానికి చెందిన డైరెక్టర్ తేర మణిపాల్ రెడ్డి,వైస్ చైర్మెన్ గా వద్దిపట్ల గ్రామానికి చెందిన డైరెక్టర్ సపావత్ సీతారాము నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు.త్వరలోనే పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.అవిశ్వాసం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కొండమల్లే పల్లి సీఐ ధనుంజయ గౌడ్ పర్యవేక్షణలో గుడిపల్లి,మల్లేపల్లి ఎస్ఐలు రంజిత్ రెడ్డి,వీరబాబు,సిబ్బంది విధులు నిర్వర్తించారు.

రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే కేసీఆర్ , కేటీఆర్ జైలుకు పోవడం ఖాయం

- కేసీఆర్ ను గద్దె దింపడంలో రాజగోపాల్ రెడ్డి పాత్ర కీలకం
- కాంగ్రెస్ మండల నాయకులు ఖమ్మంపాటీ సైదులు

నవతెలంగాణ -మునుగోడు



మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే కేసీఆర్, కేటీఆర్ జైలుకు పోవడం ఖాయమని కాంగ్రెస్ మండల నాయకులు ఖమ్మంపాటి సైదులు అన్నారు.మండలంలోని పులిపల్పుల గ్రామంలో గురువారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడారు . పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు సంక్షేమ పథకాల పేరుతో వేలకోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, కేటీఆర్ , హరీష్ రావు తో పాటు మరో కొంతమంది మాజీ మంత్రుల అవినీతి అక్రమాలను ఒక్కొక్కటిగా వెలుగులోకి తీసి బయట పెట్టేందుకు రాజగోపాల్ రెడ్డికి హెూం శాఖ మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. రాజగోపాల్ రెడ్డికి హోం శాఖ మంత్రి ఇచ్చిన వెంటనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను గెలిపించడమే లక్ష్యంగా రాజగోపాల్ రెడ్డి ప్రతి నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొని ప్రజలను చైతన్యం చేసి 11 స్థానాలను గెలిపించుకునేందుకు కృషిచేసిన రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు . కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో రాజగోపాల్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని గుర్తు చేశారు . ఈ ఐదు సంవత్సరాలలో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి అద్దం పట్టేలా అభివృద్ధి కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

ప్రాజెక్టులను కేంద్రం చేతికి అప్పజెప్పడం సరికాదు

నవతెలంగాణ-ఆలేరుటౌను



కృష్ణా నదిపై ఉన్న నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు కేంద్రం చేతికి అప్పజెప్పడం సరికాదని, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కృష్ణా నీటి విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో భారీ బహిరంగసభకి ఏర్పాటు జరుగుతున్నట్లు చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు కృష్ణానదిపై మంచినీటిని, సాగునీరుని వాడుకోవాలన్నా, జల విద్యుత్తు తయారు చేసుకోవాలన్నా కేంద్రం అనుమతితోనే వాడుకోవాల్సి వస్తుందన్నారు. ఈనెల 13వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

12 నుంచి నులిపురుగుల నివారణ పై అవగాహన



నవతెలంగాణ-మోతే

ఈ నెల 12వ తారీకు నుండి జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి నాగరాజు తెలిపారు మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు అంగన్వాడి టీచర్లకు ఆశ కార్యకర్తలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు .వైద్యాధికారి మాట్లాడుతూ ఒకటి నుండి 19 ఏండ్ల పిల్లల్లో ఎక్కువగా పరాన్న జీవితం ద్వారా సంక్రమించి నూలి పురుగులు కొంకి పురుగులు ఏలిక పాముల నివారణకు ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర 2 నుండి 19 ఏండ్ల పిల్లలకు ఆల్బెండజోల్ 400 మాత్రలు అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేయటం జరుగుతుందన్నారు వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈనెల 13 నుండి 18 వ తేదీ వరకు 9 నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు విటమిన్ ఏ ద్రావణం పిల్లలను వచ్చే రేచీకటిని అరికట్టడానికి ఈ ద్రావణం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సీత హెచ్ ఎస్ కమలమ్మ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం



నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకిం చాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. గురువారం ఫిబ్రవరి 16 దేశవ్యాప్త కార్మికుల సమ్మెను గ్రామీణ బంధు జయప్రదం చేయాలని పోచంపల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ అమలుకు నోచుకోలేదన్నారు. అనంతరం సీఐటీయూ కార్యాలయంలో అంగన్వాడీ ఉద్యోగుల సమావేశం సందర్భంగా హాజరై మాట్లాడారు. గత మూడు నెలలుగా అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు రాక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వసంత రుక్మిణి ప్రమీల రాములమ్మ నరేష్ ముతమ్మ శారద హరికృష్ణ రాజు శంకరయ్య బాలయ్య మమత శిశోభ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



నిద్రావస్థలో ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు

నవతెలంగాణ -దేవరకొండ

నల్లగొండ జిల్లా డీఐఈఓ అవినీతి అక్రమాల లో ఇంటర్ బోర్డు ఉన్నతాధికారుల నిద్ర వ్యవస్థలో ఉన్నారని, వాటా ఎంతో సమాధానం చెప్పాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ నలగొండ జిల్లా ఇంటర్ బోర్డు అధికారి డీఐఈఓ అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా, సూర్యాపేట జిల్లాలో పరీక్షల నిర్వహణ లో సీనియార్టీ పాటిస్తున్న నల్లగొండ జిల్లాలో మాత్రం పూర్తి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ డిఐఓ కేవలం ఉత్సవ విగ్రహం లాగా కూర్చొని వచ్చే ఆర్థిక లావాదేవీల పని మాత్రంమే చూసుకుంటున్నారని ఆరోపించారు. పరీక్షల నిర్వహణ డ్యూటీ నుంచి పక్కకు తప్పుకొని డి ఈ సి కమిటీలకు అప్పగించి చేతులు దులుపుకున్నారన్నారు. నల్లగొండ జిల్లా డిఐఈఓ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని పత్రికల్లో వస్తున్న కనీసం తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యదర్శి ఏమాత్రం పట్టించుకోకపోవడం లేదన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్, దేవరకొండ మల్లేపల్లి,చింతపల్లి, డిండి, పి.ఎ పల్లి కార్యదర్శులు కాత్రావత్ దేవేందర్,మల్లిగారి శివ, చరణ్,బుషరాజు రాము,మహేష్,దున్న రవి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా ప్యాడ్లు, నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



భారత మూడవ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఖాన్ 127 వ జయంతి సందర్భంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఇమాంపేట కస్తూర్బా బాలికల విద్యాలయ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు ,నోట్ బుక్స్ పంపిణీ చేసినట్టు సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది ఎండి ఖాలేద్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాకీర్ హుస్సేన్ ఒక గొప్ప నాయకుడని విద్యావేత్త అన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది తల్లమల్ల హసేన్ మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ జీవితం తమ అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ మేడమ్ సుంకరి అనిత, ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి జహంగీర్, న్యాయవాది ఏడింథ్ల అశోక్, ఉపాధ్యాయులు విద్యార్థులు కాజామియా, ముబీన్,రమణ తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

- డీఎస్పీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి 21 వరకు జరగనున్న సందర్భంలో నల్లగొండ ఇన్చార్జి డీఎస్పీ లక్ష్మీనారాయణ గురువారం మండల పరిధిలోని చెరువుగట్టు లో గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కళ్యాణ మహోత్సవం జరిగే ప్రదేశాన్ని, అగ్నిగుండాల ప్రదేశాన్ని, వాహనాల పార్కింగ్ భక్తుల రాకపోకల విషయాలను స్థానిక ఎస్సై ఎన్ అంతి రెడ్డి, కనగల్ ఎస్సై రామకృష్ణ ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ తో కలిసి పరిశీలించి చర్చించారు. భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయడం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిఘా పెంచడం సీసీ కెమెరాలు ఏర్పాటు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 09, 2024 | www.navatelangana.com

బాల్క సుమన్ బేషరతుగా క్షమపణ చెప్పాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల శ్రీనివాస్

నవతెలంగాణ -అడవిదేవులపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై స్థాయిని మించి అసభ్య పదజాలంతో దూషించిన బాల్క సుమన్ వెంటనే క్షమాపణ చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల శ్రీనివాస్ కోరారు. గురువారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమంగా సంపాదించిన అవినీతి సొమ్మును బలుపును చూసుకొని ముఖ్యమంత్రి పై తన స్థాయిని మరిచి అవాకులు చివాకులు పేలడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇదే విధంగా టిఆర్ఎస్ నాయకులు తన ప్రవర్తన మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోపగని హనుమంతు, మండల వర్కింగ్ ప్రెసిడంట్ గుండా శ్రీనివాస్,మండల నాయకులు బండి నాగేశ్వరరావు, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు గొడుగు హనుమయ్య, అడవిదేవులపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకొండ హరీష్,పేర్ల గంగరాజు,మర్రి రమేష్,అన్నెబోయేన మల్లి కార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పలగూడెం హత్య కేసులో వీడిన మిస్టరీ

- ముగ్గురు నిందితులు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన నల్లగొండ ఇన్చార్జి డి.ఎస్.పి లక్ష్మీనారాయణ



నవతెలంగాణ- నల్లగొండ టౌన్

కేతపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామంలో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు నల్లగొండ ఇన్చార్జి డిఎస్పి లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 3న ఇప్పలగూడెం లో జరిగిన హత్య కేసులో మృతిని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేతేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అదే గ్రామానికి చెందిన మోదాల శ్రవణ్ కుమార్ కు చెందిన వ్యవసాయ భూమిలో మృతుడు వంటల సైదులు కూలి పని నిమిత్తం వెళ్లేవాడు. అదే సమయంలో శ్రవణ్ భార్యతో సైదులు చనువుగా ఉండేవాడు. దీనితో శ్రవణ్ తన భార్యతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నడని అనుమానంతో జరిగిన విషయాన్ని తన సొంత బామ్మర్ది కూడకూడ గ్రామానికి చెందిన బండారి వెంకటేశ్వర్లు, ఏ .వెంకటేష్ కు చెప్పి ఎలాగైనా సైదులు ను చంపాలని అన్నాడు. అందుకు బామ్మర్ది ఒప్పుకొని ఈ నెల2 న మోదాల శ్రవణ్ కుమార్, తన బామ్మర్ది వెంకటేష్, సైదులును చంపేందుకు పథకం వేసుకున్నారు. సైదులు కదలికలను తెలుసుకొనుటకు అదే గ్రామంలో నివాసం ఉంటున్న వెంకటేష్ బాబాయి కొడుకు బండారి సాయి ఏ.సాయి కుమార్ ను కలిసి మృతుణ్ణి చంపే పథకం చెప్పి అందుకు తన సహాయం కావాలని అడిగారు. అందుకు సాయి కుమార్ కూడ ఒప్పుకున్నాడు. అందరూ కలిసి ఊర్లో నే శ్రవణ్ కుమార్ యొక్క వ్యవసాయ భూమి వద్ద మందు, బీర్లు తాగి, తమ పథకంలో బాగంగా సైదులు చంపుటకు వ్యవసాయ పొలం వద్ద పొలం పనిముట్లకు వాడే ఇనుపు సుత్తెను తమ బండిలో పెట్టుకున్నారు. రాత్రి 7.30 గంటల సమయంలో సైదులు అదే గ్రామంలో బెల్ట్ షాప్ వద్ద మందు తాగుతుండగా వెంకటేష్,సాయి ఇద్దరు అక్కడికి వెళ్ళి మృతినితో కలిసి, మనం బయటకు వెళ్లి మాట్లాడుకుంటూ మందు తాగుదామని నమ్మబలికి అక్కడ నుండి మృతుణ్ణి తమ వెంట ఇప్పలగూడెం గ్రామ శివారులోని ఐకెపీ సెంటర్ వద్దకు తీసుకెళ్లారు. ఇంతలో శ్రవణ్ కుమార్ కూడా తన వ్యవసాయ భూమి వద్ద నుండి ఐకెపి సెంటర్ వద్దకు వచ్చాడు. అక్కడ అందరూ కలిసి తమ వెంట తీసుకోవెళ్లిన మందు, బీర్లు తాగారు. ఇదే సమయంలో సైదులు ఎందుకు తన భార్య వెంట ఎందుకు పడుతున్నావ ని శ్రవణ్ కుమార్ సైదులను అడగడంతో వారిద్దరి మధ్య గొడవ పెరిగింది. దీంతో ఆగ్రహం చెంది శ్రవణ్ కుమార్,వెంకటేష్ తమతో పాటు తెచ్చుకున్న సుత్తెతో కుడి కన్ను పక్కన, కుడి చెవి, మెడపై, ఛాతిపై, కుడి కణతపై ఎడమ కాలు తొంటి పై బలంగా కొట్టి హత్య చేశారు. సైదులను హత్య చేసే సమయంలో సాయి కుమార్ రోడ్డుపై కాపలాగా ఉన్నాడు. ముగ్గురు నిందితులను బుధవారం అరెస్టు చేసి నేరానికి ఉపయోగించిన మూడు సెల్ ఫోన్ లు, (2) మోటార్ సైకిళ్ళు, సుత్తెను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. ఈ కేసు ఛేదించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. రాఘవ రావు, కేతేపల్లి , ఎస్ఐ శివ తేజ, సిబ్బంది మహేష్,అజిత్ రెడ్డిలను డీఎస్పీ అభినందించారు.

ఎడమ కాలువకు నీటి నిలుపుదల



నవతెలంగాణ-మిర్యాలగూడ్

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువకు గురువారం ఉదయం 11 గంటలకు నీటి విడుదలను నిలిపివేసినట్లు ఎన్ఎస్పీ అధికారులు తెలిపారు. ఖమ్మం జిల్లాలో తాగునీటి అవసరాల కోసం ఎన్ఎస్పీ అధికారులు గత నెల జనవరి 31 బుధవారం సాయంత్రం నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయం నీటి నిల్వలు డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విషయంతెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్ఎస్పీ ఉన్నతాధికారులు ఎడమ కాలువ ద్వారా తొమ్మిది రోజులపాటు 34,809క్యూసెక్కులు (3టీఎంసీలు) నీటిని విడుదల చేసారు.దీనితో పాలేరు రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకోవడంతో,అధికారులునీటి విడుదలను నిలిపివేశారు

ప్రస్తుతం సాగర్ నీటి సమాచారం

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం గురువారం నాటికి 518.10 అడుగులు ఉంది. ఇది 145.8335టీఎంసీలకు సమానం. ఎస్-ఎల్బీసీ ద్వారా 1233 క్యూసెక్కులు, మొత్తం ఔట్ఫ్లో వాటర్గా 9714 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి 3447 నాగార్జున సాగర్కు ఇన్ఫ్లో వాటర్గా క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 820.40 అడుగులుంది. ఇది 41.1060 టీఎంసీలకు ఉంది

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 50 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 32 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Donthagani Matapally, S/o. Shivaiah, Age: 39years, Occ: Lecturer, Syyed Jamal Memorial College, Kodad, R/o. H.No. 6-21, Sarvaram, Garidepally, Suryapet, Suryapet District.
2) Pagadala Surender, S/o. Narayana, Age: 40 year, Occ: Record Asst., TSWRS., Jr. College, Mottampally, Empl. Id: 6231103, R/o. H.No. 1-109, velijarla, Farook nagar District.
3) Dheeravath Narsimha, S/o. Pedda Samya, Age: 50 years, Occ: SA, MPUPS Mulkalakalva, Empl. Id: 1932394, R/o. H.No. 1-91-536, APHB Colony, near, Srinagar Colony, Miryalguda, Nalgonda District.
4) Donthagani Naresh Goud, S/o. Venkateswarlu, Age: 28years, Occ: Agriculturer Extention Office, Huzurnagar, Empl. Id: 3000103, R/o.H.No. 17-195/A, Huzurnagar, Surypeta District.
5) Donthagani Srinu, S/o. Veeraiah, Age: 41years, Occ: Lecturer, Syed Jamal B.Ed Memoial Jr. College, Kodad, R/o. H.No. 3-55, Sarvaram, Garidpally, Suryapet District.

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AMGT02M Ticket No. 25 which was sanctioned bearing prior sanction order No. 112/ 2018 and date on 09-05-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 3,86,860-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 49 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 36 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Etteboina Janaki Ramulu, S/o. Bramaiah, Age: 35 years, Occ: Correspondent, Sandeepani Gurukul High School, Miryalaguda, R/o.H.No.6-7,Bandamdeedigudem, Takkellapadu, Miryalaguda Mandal, Nalgonda District. 508207
2) Nandipati Jaardhan, S/o. Saidaiah, Age: 53 years, Occ: SA(Social), MPUPS Gudur, Emp Id: 1939817, R/o. H.No. 2-175, Gandhi Nagar Colony, Miryalaguda Mandal, Nalgonda District 508207.
3) Jellipalli Veeraiah, S/o. Saidulu, Age: 41 years, Occt: SGT, MPUPS Tripuraram, Emp Id: 1939612, R/o. H.No. 7-373, Bhagya Nagar Colony, Ramachandragudem, Miryalaguda Mandal, Nalgonda District. 508207
4) Amireddy Srinivas Reddy, S/o. Laxmikanth Reddy, Age: 45 years, Occ: SGT Bettugudem, Palakeedu, Emp Id: 1939244, R/o. H.No. 18-632, Santhosh Nagar, Miryalaguda Mandal, Nalgonda District. 508207
5) Meda Venkat Reddy, S/o. Ram Reddy, Age: 42 years, R/o. H.No. 7-1109, Bangarigadda, Miryalaguda Mandal, Nalgonda District. 508207
6) Kodati Nagaraju, S/o. Satyanarayana, Age: 45years, Occ:Private Job, R/o. H.No. 11-11-175/1-1, 1st Floor, Bypass Road, Sriramnagar 2nd lane, Rehmath Nagr, Khammam Urban, Khammam District. 507002

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AMGT01M Ticket No. 32 which was sanctioned bearing prior sanction order No. 435/ 2017 and date on 02-11-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 3,34,105-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S. No. 239 OF 2022

BETWEEN:
B.Rajamallaiah @ Mukesh ...Plaintiff's
AND
G.Sadananda Rao ....Defendants

To,
Ganna Sadananda Rao S/o G.Venekateshwara Rao, Aged about 58 years, Occ: Business, R/o H.No. 3-12, Medikunta Pally Village, Moota Kondur Mandal, Nalgonda district

NOTICE

Take notice that the above named Plaintiff filed the Suit against defendant for Suit for Specific Performance of Agreement of sale Dated 07-09-2020 in respect of suit schedule property against you on the file of Hon'ble SENIOR CIVIL JUDGE AT SANGAREDDY. The said case is posted to 05-03-2024 at 10-30 A.M for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
M.GIRIDHAR,
Advocate,
Sangareddy

డాక్యుమెంట్స్ పోయినవి

కీ॥శే॥ మల్లబోయిన దానయ్య తండ్రి: రామయ్యకు చెందిన డాక్యుమెంట్లు నెంబరు 61/1988,62/1988 గలవి ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి.దొరికినవారు ఈ అడ్రస్కు తెలియజేయగలరు.ఇం.నెం.1-4,కొత్తగుండ్ల పల్లి,యాదగిరిగుట్ట,సెల్:9704778041.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 51 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 36 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Gotte Jyothi, W/o. Ramaiah, Age: 43 years, Occ: Business, (Jyothi Ladies Emporiem, Thripuraram), R/o. H.No. 3-82, Near Main Road, Thripuraram Mandal, Nalgonda District. 508207
2) Ramavath Gangya, S/o. Farshya, Age: 47 years, Occ: Jr. Assistant, ZPHS Neelaigudem, R/o. H.No. 5-75, Water Tank Thanda, Nandipahad, Miryalaguda Mandal, Nalgonda District. 508207
3) Kethavath Saida, S/o. Ramla, Age: 46 years, Occ: SA, ZPHS Kolanupaka, Aliar (M), Emp Id: 1927239, R/o. H.No. 28-1039, Vidya Nagar, Near Water Tank, Miryalaguda Mandal, Nalgonda District. 508207
4) Basireddy Narsireddy, S/o. Narayana Reddy, Age: 35 years, Occ: Agent (Margadharshi Chit Funds Pvt. Ltd.,) Miryalaguda, R/o. H.No. 2-6, Nethapuram, Regulagadda, Nidamanoor Mandal, Nalgonda District. 508207
5) Gotte Giri, S/o. Saidulu, Age: 43 years, Occ: Proprieter, Chanakya Diagnostic Center & Medical Hall) Miryalaguda, R/o. H.No. 1-42, Nethapuram, Regulagadda, Nidamanoor Mandal, Nalgonda District. 508207
6) Katakam Nagabhushana Chary, S/o. Venkata Chary, Age: 46 years, Occ: SGT, ZPHS Thungapahad, Emp Id: 1939808, R/o. H.No. 3-2, Thripuraram, Miryalaguda Mandal, Nalgonda District. 508207
7) Gotte Ramaiah, S/o. Saidaiah, Age: 51 years, Occ: Proprieter (Jyothi Ladies Emporiem, Thripuraram), R/o. H.No. 3-82, Near Main Road, Thripuraram Mandal, Nalgonda District. 508207

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AMGT03M Ticket No. 26 which was sanctioned bearing prior sanction order No. 333/2018 and date on 27-12-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 5,11,772-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/ Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 45 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 32 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Gotte Ramaiah, S/o. Saidaiah, Age: 51 years, Occ: Proprieter, (Jyothi Ladies Emporiem, Thripuraram), R/o. H.No. 3-82, Near Main Road, Thripuraram Mandal, Nalgonda District.
2) Gotte Venkateswarlu, S/o. Saidulu, Age: 38 years, Occ: Proprieter (Venkata Sai Medicals, Miryalaguda), R/o. H.No. 1-42, Regulagadda, Nidamanoor, Nalgonda District.
3) Katakam Naga Bhushana Charyulu, S/o. Venkata Chary, Age: 46 years, Occ: SGT, ZPHS Thunga pahad, Emp Id:1939808, R/o. H.No.3-2, Thripuraram, Nalgonda District.
4) Kanduri Jithendar, S/o. Narsimhulu, Age: 48 years, Occ: Junior Assistant, NSC Division, Miryalaguda, R/o. H.No. 4-224, Sagar Road, Thripuraram, Nalgonda District.
5) Jala Saidulu, S/o. Shriramulu, Age: 38 years, Occ: Proprieter, (Sai Fashions, Miryalaguda), R/o. H.No. 1-83, Regulagadda, Nidamanoor, Nalgonda District.
6) Amgothu Thavu Naik, S/o. Lachi Ram, Age: 48 years, Occ: Community Health Officer, PHC Thripuraram, R/o. H.No. 18-889-1, Ashok Nagar, Miryalaguda Mandal, Nalgonda District.

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AMGT04M Ticket No. 19 which was sanctioned bearing prior sanction order No. 132/ 2019 and date on 28-05-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 6,27,071-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 44 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 32 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Gotte Ramaiah, S/o. Saidaiah, Age: 51 years, Occ: Proprieter, (Jyothi Ladies Emporiem, Thripuraram), R/o. H.No. 3-82, Near Main Road, Thripuraram Mandal, Nalgonda District. 508207
2) Kanduri Jithendar, S/o. Narsimhulu, Age: 48 years, Occ: Junior Assistant, NSC Division, Miryalaguda, R/o. H.No. 4-224, Sagar Road, Thripuraram, Nalgonda District. 508207
3) Katakam Naga Bhushana Charyulu, S/o. Venkata Chary, Age: 46 years, Occ: SGT, ZPHS Thungapahad, Emp Id: 1939808, R/o. H.No. 3-2, Thripuraram, Nalgonda District. 508207
4) Amgothu Thavu Naik, S/o. Lachi Ram, Age: 48 years, Occ: Community Health Officer, PHC Thripuraram, R/o. H.No. 18-889-1, Ashok Nagar, Miryalaguda Mandal, Nalgonda District. 508207
5) Gotte Venkateswarlu, S/o. Saidulu, Age: 38 years, Occ: Proprieter (Venkata Sai Medicals), Miryalaguda, R/o. H.No. 1-42, Regulagadda, Nidamanoor, Nalgonda District. 508207

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AMGT04M Ticket No. 21 which was sanctioned bearing prior sanction order No. 132/ 2019 and date on 28-05-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 6,27,071-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 46 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its ZonalLegal Officer,R. Suman Kumar, S/o. Charles, Aged about 32 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Mohammed Ayoob Khan, S/o. Shareef, Age: 44 years, Occ: Integration, TSSPDCl Narekal, Empl. Id:1072723, R/o. H.No. 14-398, Seetharampuram, Near Geetamandir, Miryalaguda Mandal, Nalgonda District.508207
2) Mahammed Saphy Khan, S/o. Ghani, Age: 38 years, Occ: Sr. Asst. Sub-ERO, Haliya, TSSPdCL, Miryalaguda, Empl. Id: 1074107, R/o. H.No. 14-297, Seetharampuram, Miryalguda Mandal, Nalongda District. 508207
3) Mohmad Rizvan Khan, S/o. Yousuf Ali, Age: 43 years, Occ: Sr. Asst. Sub ERO, Haliya, TSSPDCL Miryalaguda, Empl. Id: 1072721, R/o. H.No. 14-432, Geetamandir, Miryalaguda Mandal, Nalgonda District. 508207

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AMGS04F Ticket No. 20 which was sanctioned bearing prior sanction order No. NG251019P200 and date on 25-10-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 24,143-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 48 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Miryalaguda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 32 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Prathani Srinivas, S/o. Narasimhulu, Age: 45 years, Occ: Prop. Sri Laxmi Venkateshwara Agencies, Miryalguda, R/o. H.No. 1-30, Medaram, Nereducherla, Suryapet District. 508201
2) Pradhanapu Srinivasa Rao, S/o. Kistaiah, Age: 48 years, Occ: FM GR-IV, Telangana State Power Generation Corporation Limmited, Nagarjunasagar. Emp Id: 01071 446, R/o. H.No. F-70, TSGENCO, Pylon Colony, Nagarjunasagar, Peddavoora, Nalgonda District. 508203
3) Sirikonda Anil Kumar, S/o. Ramulu, Age: 45 Years, Occ: SGT., MPPS., Penchikaldinne, Emp Id: 193933, R/o. H.No. 1-124, Penchikaldinne, Nereducherla, Suryapet District. 508218
4) Rachuri Venkateshwarlu, S/o. Bujangam, Age: 56 years, Occ: Panchayat Secretary, Thripuraram, Emp Id: 1933036, R/o. H.No. 18-198/1, Shanthi Nagar, Miryalguda Mandal, Nalgonda District. 508207
5) Kattekola Venkateshwarlu, S/o. Pedasaidulu, Age: 41 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt., Miryalguda Branch, R/o. H.No. 18-1634, 1st Floor, Miryalguda Function Hall, Hanuman pet, Sagar Road, Miryalguda Mandal, Nalgonda District. 508207
6) Sammeta Saidulu, S/o. Lingaiah, Age: 30years, Occ: Acounts Officer, Akshara Chit Funds Pvt., Miryalguda Branch, R/o. H.No. 18-1634, 1st Floor, Miryalguda Function Hall, Hanuman pet,Sagar Road, Miryalguda Mandal, Nalgonda District. 508207

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series AMGT01M Ticket No. 24 which was sanctioned bearing prior sanction order No. 435/2017 and date on 02-11-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 2,95,345-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/ Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 24 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Nalgonda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 32 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Bimanapalli Bala Ram, S/o. Sathaiah, Age: 45 years, Occ: Business (Sai Photo Studio & Video Graphics), R/o. H.No. 6-32, Koyyalagudem,Choutuppal Mandal, Yadardi Bhongir District. 508252
2) Macherla Krishna, S/o. Rama Chandram, Age: 52 years, Occ: LIC Agent & M/s. Padmavathi Hand looms, R/o. H.No. 1-59, Koyyalagudem, Choutuppal Mandal, Yadardi Bhongir District. 508252.
3) Gandamalla Vishwapuram, S/o. Narasiah, Age: 52 years, Occ: LP(Telugu), Motakondar, Yadadri Bhongir District, Emp Id: 1941577, R/o. Flat No. 201, 2nd Floor, Budhaa Nagar, Deepika Enclave, Peerzadiguda, Uppal, K.V. Rangareddy District. 500039
4) Kummarikuntla Krishnaiah, S/o. Pichaiah, Age: 48 years, Occ: SGT, ZPHS Munipampula, Ramannapet Mandal, Emp Id: 1941966, R/o. H.No.2-129, Mandra Narketpally Mandal, Nalgonda District. 508114
5) Ganji Govardhan, S/o. Vijay, Age: 32 years, Occ: Recovery Incharge, Akshara Chit Funds Pvt. Ltd., Bhongir Branch, R/o. H.No. 8-166, Padmavamshi Colony, Choutuppal Mandal, Yadadri Bhongir District.

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series ACUT01J Ticket No. 23 which was sanctioned bearing prior sanction order No. 292/ 2018 and date on 31-10-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 2,50,433-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 26 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Nalgonda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 32 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Dubba Sreenaiah, S/o. Ramulu, Age: 37 Years, Occ: Business, R/o. H.No. 4-10-184, Srinagar Colony, Nalgonda Mandal, Nalgonda District. 508001
2) Surarapu Srinivasulu, S/o. Guravaiah, Age: 49 years, Occ: Jr. Assistant, Dept. of Tribal Development Office, Suryapet, R/o. H.No. 1-23/3, Thipparthi, Nelakondapalli Mandal, Nalgonda District. 508247
3) Bontha Venkataiah, S/o. Papaiah, Age: 50 years, Occ: Bricks Business, Nalgonda, R/o. H.No. 3-106, Vutlapalli, Gurrampode Mandal, Nalgonda District. 508266
4) Shaik Masthan, S/o. Meera, Age: 56 years, Occ: Lemon Marcant, Nalgonda, R/o. H.No. 5-64/12, Dwaraka Nagar, Akkalayigudem, Nalgonda District. .
5) Gummakonda Sreenivaulu, S/o. Kistaiah, Age: 52 Years, Occ: Training Officer, Govt. I.T.I., Nalgonda, R/o. H.No.2-4-678, Road No.10, Near, SLMS Hospital, New Nagole Colony, L.B.Nagar, Rangareddy District.

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series ANGM01K Ticket No. 02 which was sanctioned bearing prior sanction order No. 312/2018 and date on 27-11-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 69,538-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 23 of 2023

BETWEEN:
M/S. Akshara Chit Funds Pvt Ltd., Nalgonda Branch, Represented by its Zonal Legal Officer, R. Suman Kumar, S/o. Charles, Aged about 36 years, R/o. Khammam Town and District. **.............DISPUTANT**

AND

1) Vanam Sreenadham, S/o. Rama Chandram, Age: 38 years, Occ: Business(Sri Aishwarya Laxmi Handlooms), R/o. H.No. 21-49/1, Vivekanandhaa Nagar, Dilsuknagar, Saroornagar, KV Rangareddy District. 500060
2) Jakkoju Ramesh, S/o. Veera bhadram, Age:37years, Occ: Technician(Machinist)-III, Kazipet Station, South Central Raiways, Emp Id: 24890334899, R/o. H.No.1-302, Kondaparthy, Hanamkonda, Warangal District. 506003
3) Akula Narsing Rao, S/o. Laymaiah, Age: 51years, Occ: Technician(TRS)-I, Kazipet Station, South Central Railways, Emp Id: 24290334942, R/o. H.No. 2-31, 2-Ward, Station Ghanpur, Warangal District. 506143
4) Alluri Sunder, S/o. Mallaiah, Age: 54 years, Occ: Technician (Machinist)-III, Kazipet Station, South Central Railways, Emp Id: 242IE090276, R/o. 25-8-170/1, Madikodu, Kazipet Mandal, Warangal District. 506003
5) Yarragani Sri Hari, S/o. Bixam, Age: 35 years, Occ: Branch Manager, Akshara Chit Funds Pvt. Ltd., Choutuppal, R/o. H.No. 5-382, Kandala, Rangareddy Trust Bhavan, Choutuppal Mandal, Yadadri Bhongir District. 508252
6) Vangari Padma, D/o. Ravinder, Age: 25 years, Occ: Accounts Officer, Akshara Chit Funds Pvt. Ltd., Choutuppal, R/o. H.No. 5-382, Kandala, Rangareddy Trust Bhavan, Choutuppal Mandal, Yadadri Bhongir District. 508252

....Defendants/Opponents/ Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series ACUT02J Ticket No. 26 which was sanctioned bearing prior sanction order No. NG180320P059 and date on 18-03-2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is **Rs. 4,64,610-00**

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/ Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on **Date. 26-02-2024 At 11.00 A.M.**, in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and seal of this **22-01-2024**

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT. DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

ఘనంగా మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం

నవతెలంగాణ-చివ్వేంల

మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ ప్రాంగణములో ఉన్న శ్రీఉమామ హేశ్వరస్వామికి పుష్యమాసశివరాత్రి సందర్భంగా గురువారం బ్రహ్మశ్రీ మంత్రమూర్తి మనోహరశర్మ ఆధ్వర్యంలోమహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులుఅత్యంత భక్తిశ్రద్ధలతో అభిషేకంలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమములో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులు అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

రోడ్డు భద్రత నియమాలపై వాహనదారుల అవగాహన పెంచుకోవాలని ఎస్సై కే.సత్యనారాయణ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆటో యూనియన్ వాహనదారులకు భద్రత నియమాలు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఆటో వాహనదారుడు పరిమితికి మించి వాహనాల్లో ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని తెలిపారు. అదేవిధంగా ఆటో వాహనదారులందరూ వాహన డాక్యుమెంట్లతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలని, గంజాయి, డ్రగ్స్ వాడకంపై సమాచార అందించాలని, సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. 8712686040 నెంబర్ లేదా 100 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాసిమెంట్స్ ఆధ్వర్యంలో ఉచితమెగా పశువైద్యశిబిరం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లిలో నేడు మహాసిమెంట్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మహాసిమెంట్స్ పరిశ్రమవారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో పశువులు గొర్రెలు, మేకలు పెంపుడు కుక్కలకు కావాల్సిన చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు.

నిరుపేద వధువుకు పుస్తే, మెట్టెలు అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల సదాచార్ ట్రస్ట్ సేవ మందిర్‌లో ఆర్థికంగా వెనుకబడిన పట్టణానికి చెందిన దాచేపల్లి రఘు కుమార్, కవితల పుత్రిక గాయత్రి వివాహం నిమిత్తం ఈగ రామయ్య, సోమలక్ష్మి, ఈగ సతీష్ అనూష ల దంపతుల సహకారంతో మంగళసూత్రం, మట్టెలు, నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు కన్వీనర్ ఈగా దయాకర్ గుప్తా మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన హిందూమతంలోని కుటుంబాలకు చెందిన వారు వివాహం చేసుకొనే వధువు పెళ్లి పత్రిక, ఆధార్ కార్డు తెల్ల రేషన్ కార్డుతో ముందుగా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మిర్యాల శివకుమార్, ఈగ విజయలక్ష్మి, మిర్యాల కవిత, మొలుగురి పద్మ, బచ్చు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

ఆకుల మోహన సాయికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణానికి చెందిన ఆకుల శ్రీనివాస్ కుమారుడు ఆకుల మోహన సాయి అనలాగ్ ఆస్ట్రోనాట్ మిషన్ కు భారతదేశం నుండి రెండోసారి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మూడో వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి మరియు లింగారెడ్డి గురువారం సన్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి నెలలో పోలాండ్ దేశంలో 25 రోజులపాటు శిక్షణ నిమిత్తం మోహన సాయి వెళ్తారన్నారు లునారస్ అనలాగ్ ఆస్ట్రోనాట్ మిషన్ కు భారతదేశం నుండి రెండవసారి మోహన సాయి ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

ఆలయాల అభివృద్ధికి దాతల సహకారం అవసరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఆలయాల అభివృద్ధికి దాతర సహకారం ఎంతైనా అవసరమని నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు శిరిడి సాయిబాబా దేవాలయం చైర్మెన్ ముక్క గణేష్ అన్నారు గరిడేపల్లి మండలం కాలపల్లి గ్రామంలో షిరిడి సాయిబాబా సింహాసనం కిరీటం ఏర్పాటు చేయటానికి రెండింటికి ఒక లక్ష ఇరవై వేల రూపాయల ఖర్చు అవుతుందన్నార వాసవి సేన అధ్యక్షుడు ముక్కపృద్వి కుమార్ గురువారం హుజూర్నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో 5116 రూపాయలు కమిటీకి విరాళంగా అందజేసినారు ఈ కార్యక్రమంలో వాసవి సేన మహిళా అధ్యక్షురాలు తమ్మన సుజాత తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-మునగాల

బడ్జెట్లో వికలాంగులకు అధిక నిధులు కేటాయించాలని లేనిచో డిప్యూటీ సి ఎం ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ఇంటి ని ముట్టడిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్య క్షులు గిద్దె రాజేష్ హెచ్చరించారు. గురువారం మండల పరధిలోని తిమ్మారెడ్డి గూడెంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న తొలిబడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని మంత్రి దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. వికలాంగుల సంక్షేమానికి 300 కోట్లు కేటాయించాలని కోరారు. ఆ సంఘం మండల అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి అధ్య క్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈద య్య బాబు, సంఘం జిల్లా అధ్యక్షులు కుర్రా గోపి యాదవ్, తిమ్మారెడ్డి గూడెం మాజీ సర్పంచ్ సోమిరెడ్డి సైదిరెడ్డి, నాయకులు బలుపూనూరి శ్రీనివాస్ రెడ్డి, తిమ్మరెడ్డి ఏసు రెడ్డి, ఎర్ర నాగలక్ష్మి, కేతి రెడ్డి పిచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

సామాన్యులకు అందుబాటులో ఆర్కా రెనుల్ట్ ట్రైబర్ కార్

- టి.వెంకటయ్య

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట ప్రజలకు నూతన ఆధునిక వసతులతో ఆర్కా రెనుల్ట్ ఆటో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ రెనుల్ట్ ట్రైబర్ న్యూ వర్షన్ కార్ సామాన్యులకు అందుబాటులో ఉంటుందని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి. వెంకటయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనగాం ఎక్స్ రోడ్ వద్దగల రెనుల్ట్ ట్రైబర్,కార్ షోరూంను ప్రారంభించి మాట్లాడారు. పట్టణ ప్రజల సర్వీస్ కోసం కోసం షోరూం ప్రారంభించడం అభినందనీయమన్నారు. వినియోగదారులకు కంపెనీ ఇంకా మంచి న్యూ వర్షన్ తో మంచి సర్వీసులు అందించాలని కోరారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ భూపతి నారాయణ గౌడ్ మాట్లాడుతూ మార్కెట్ లోకి అనేక కంపెనీలకు సంబంధించిన కార్లు వస్తున్నాయి కానీ, సామాన్యులు కొనే విధంగా ధరలు లేవని, రెనాల్ట్ ట్రైబర్ కారు లో సెవెన్ సీటర్ కాకుండా కారు టాప్ ఎండ్ ధర పది లక్షల ముప్పై ఆరువేలు మాత్రమే ఉందని వేరే కంపెనీల సెవెన్ సీటర్ కార్లు 13 నుంచి 15 లక్షల వరకు ధరలు ఉన్నాయని మధ్యతరగతి కుటుంబానికి రెనాల్ట్ ట్రైబర్ కార్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, కావున పట్టణ ప్రజలుఈఅవకాశాన్నివినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కస్టమర్ సర్వీస్ మేనేజర్ ఉదయ్ సింహ గౌడ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఎస్.కే. నజీర్, చిత్తరంజన్ దాస్, రవీందర్, రమేష్, భీమవరపు నరేష్, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి వారి నమ్మకం, విశ్వాసం పొందాలని పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి.సుబ్బారావు వర్తక సంఘం అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావులు అన్నారు. గురువారం పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ యూనియన్ బ్యాంకు 777 వ శాఖ ను సంస్థ చీఫ్ మేనేజర్ మోహన సుందరం, తెలంగాణ రీజనల్ మేనేజర్ నరేష్ లతో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. గత 120 సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా 777 శాఖలను కలిగిన సిటీ యూనియన్ బ్యాంక్ ప్రజలకు నమ్మకమైన సేవలు అందించడం అభినందనీయం అన్నారు. సిటీ యూనియన్ బ్యాంకు లో తక్కువ వడ్డీతో విద్యా, వ్యాపార, బంగారం,గృహ, వాహన,వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించుకొని ఉపాధి అవకాశాలు పెంచుకునేందుకు రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా డిపాజిట్లపై ఖాతాదారులకు అధిక వడ్డీని ఇస్తున్నామని ఇట్టి అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్రాంచ్ మేనేజర్ సత్య కుమార్, ఖమ్మం సీనియర్ మేనేజర్ రమేష్, విజయ్ కుమార్, సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ సందీప్ కుమార్, నల్గొండ మేనేజర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని సత్యనారాయణ ఆశయాలను సాధిద్దాం

నవతెలంగాణ -కోదాడరూరల్

మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు తమ్మినేని సత్యనారాయణ ఆశయాలను సాధిద్దామని ఏఐటీయూసీ ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ జీవి.రాజు పిలుపునిచ్చారు. గురువారం తమ్మర గ్రామంలో ఉన్న స్థూపం వద్ద కుటుంబ సభ్యులు తమ్మినేని సరోజనమ్మ రమేష్ ఆధ్వర్యంలో తమ్మినేని సత్యం 18వ వర్థంతిని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు సామినేని నరేష్, పోతురాజు సత్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతురాజు సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ తమ్మినేని సత్యనారాయణ గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత సాధించిన నాడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాతంగి ప్రసాదు, నాయకులు కొండ కోటేశ్వరరావు, నిడిగొండ రామకృష్ణ, మాతంగి గాంధీ ,బత్తినేనిశ్రీనివాసరావు, నిడిగొండ శ్రీను,ఎర్ర లక్ష్మీనారాయణ ,మందిరపు బిక్షమయ్య, ఎర్ర సత్యం, గోవిందరావు, సర్వయ్య, ఎస్కే మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి మంచి పేరు తేవాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

విద్యతోనే విద్యార్థులు భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు బాగా చదివి మంచి ఉద్యోగాలు సాధించి పాఠాలు చెప్పిన గురువుకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మండల విద్యాధికారి చత్రు నాయక్ అన్నారు. మండలంలోని రామగిరి వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకుల విద్యాలయంలో బుధవారం రాత్రి ఫేర్వెల్ పార్టీని నిర్వహించారు . ఈ సందర్భంగా గుడుగుంట్ల పాలెం ఎంపీటీసీ దొంగల వెంకటయ్య మాజీ సర్పంచ్ బూషిపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ పాలకవీడు మండలంలోని గుడుగుండ్ల పాలెం గ్రామంలో బీసీ గురుకుల నిర్మాణం కోసం స్థలం గుర్తించామని దానిని ఇప్పటికే చదును చేయడం జరిగిందని, స్థలంలోని త్వరలోనే ప్రభుత్వం నుంచి భవనం నిర్మాణం చేస్తామన్నారు.బహుమతులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఎంఈఓ ఎంపీటీసీ మాజీ సర్పంచిలను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టేజిపై విద్యార్థినీలు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత ,ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సిహెచ్.రేణుక ,వార్డెన్ ఏ.త్రివేణి ,టీచర్లు పాల్గొన్నారు.

మాత రమాభాయి భీమ్ రామ్ అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-దేవరకొండ

మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గిరిజన సంక్షేమ హాస్టల్-A-1లో మాత రమాబాయి భీమ్‌రామ్ అంబేద్కర్ జయంత్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వాస్కుల సత్యనారాయణ రమాబాయి త్యాగాలను గుర్తు చేశారు.అనంతరం మహనీయుల ఆశయాలను, త్యాగాలను, పాటల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పులికంటి భాస్కర్ ,నల్ల నరసింహ, సీనియర్ నాయకులు జగదీశ్,ముడి అంజయ్య ,క్రాంతి, శేఖర్, ప్రవీణ్, ఆర్ .బి .రాజు, సైదులు, మధు, విజయ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే దేశం ప్రగతి పథంలో సాగుతుందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని 101 వ బూత్ లో గురువారం ఆ పార్టీ నాయకులతో ఇంటింటికి వెళ్లి ప్రధాని మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. .

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర డైరీ,ఆవిష్కరణను గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్, సైదనాయక్, మక్ల నాయక్,శ్రీను నాయక్, సీనియర్ జర్నలిస్టులు హమీద్, అస్లం, సైదులు, జంగ లక్ష్మన్ యాదవ్, మట్టయ్య, మని తదితరులు పాల్గొన్నారు.

గొడుగులు పంపిణీ

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో గురువారం వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణి చేశారు. మిత్ర అధ్యక్షులు అంకం చంద్రమౌళి మాట్లాడుతూ వీధిలో స్కూల్ బ్యాగులు, పండ్లు, కూరగాయలు అమ్ముకునే వారికి గొడుగులు పంపిణీచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కూరెళ్ల కృష్ణాచారి, కోశాధికారి మాకం మహేష్, పీజే శాంసన్, గోపి కృష్ణ పాల్గొన్నారు.

ప్యాడ్లు, పెన్నులు పంపిణి చేసిన సివిల్ ఇంజనీర్ యాదగిరి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంలోని కృష్ణ పట్టే పరిసర ప్రాంతాలలో చింతలపాలేం, పాల్తీ తాండ, చలకుర్తి, పర్వేదుల, గ్రామాల్లో నాట్ కో ట్రస్ట్ ఆధ్వర్యంలో 4 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మూడు నెలలుగా ఉచిత గురుకుల కోచింగ్ ఇచ్చారు. కోచింగ్ తీసుకున్న సుమారు 100 మంది పిల్లలకు మండలంలోని పాల్తీ తాండకు చెందిన పాల్తి భాజ్య నాయక్ కుమారుడు పాల్తి యాదగిరి నాయక్ సివిల్ ఇంజనీర్ 100 పరీక్ష ప్యాడ్‌లు, 200 పెన్నులు, నాలుగు గురుకుల కోచింగ్ సెంటర్లో ఉచితంగా పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాట్ కో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ జీఎల్ఎన్ రావు,పాల్తి శంకర్ నాయక్, వస్రం, గణేష్,కాశయ్య లక్ష్మణ్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో మృతిచెందిన జింక

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ సమ్మక్క సారక్క వద్ద నూతనంగా నిర్మించిన ఏకో ఫారెస్ట్‌లో నాలుగు రోజుల క్రితం ఫారెస్ట్ అధికారులు జింకలను వదిలారు.గురువారం తల్లవారుజామున తిరుమలయ గట్టు సమీపంలో జింకలు ప్రధాన రహదారి మీదికి రాగా విధి కుక్కలు వెంటపడి జింకను హత మార్చాయి.స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న అధికారులు.

ఆరోగ్య వంతమైనా సమాజ నిర్మాణం అంగన్వాడీ కేంద్రాలవల్లే సాధ్యం

నవతెలంగాణ-పెద్దవూర

అంగన్వాడీలే కేంద్రంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ గోసియా బేగంఅన్నారు. మంగళవారం మండలం లోని చలకుర్తి సెక్టారు పరిధిలోని నీమానాయక్ తండా అంగన్వాడీ కేంద్రంలో భేటీ బచావో, భేటీ పడావో,పోషణ పట్వాడ, పోషణమాసం, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూపర్ వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన పోషక నియమాలను గురించి వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఆడపిల్లలను చదివిద్దాం, వారిని రక్షిద్దాం, ఎదగనిద్దాం అనే సంకేతం తోశిశు సంక్షేమ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని తెలిపారు. బాల్యవివాహాలు, చేసిన, వారికి సహకరించినవారి పై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రమావత్ వాణి, ఆయా, ఏఎన్ఎం లు, ఆశావర్కర్లు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యువత ఆటలలో క్రీడా స్ఫూర్తి చాటుకోవాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



క్రీడలతో మానసిక ఉల్లాసం తోపాటు శరీర దార్డ్యధ్యం పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వీరబోయిన యల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం మండలం లోని మేడారం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ్మ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆటల్లో క్రీడా స్ఫూర్తి చాటుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తేర సత్యనారాయణ రెడ్డి,పోశం రెడ్డి హన్మ రెడ్డి ,కుక్కల గోవర్ధన్ రెడ్డి బోడియ నాయక్,నెర్మటి సతీష్ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శికి బహుజనుల సన్మానం

నవతెలంగాణ-చింతపల్లి

గురువారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన కురుమేటి వెంకటరమణ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సబ్బండ కులాల కు బహుజనులైన నాయకులు వారు చేసిన ఉద్యమాలే ఈ రోజు జిల్లా స్థాయికి తీసుకువెళ్లాయని పలువురు కొనియాడారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడారి లింగం యాదవ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పడకండి మదర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ రహీం, రూప్ సింగ్, మాధగోని జంగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారం మండల కేంద్రంలో ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందిన రైతు జోగు మల్లయ్య కుటుంబాన్ని భువనగిరి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్ గురువారం పరామర్శించారు. మల్లయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర సిద్ధించిన నాటి నుంచి ఏ ప్రధాని చేయని సంక్షేమ, అభివృద్ధిని మోదీ చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం, నాగారం , బీజేపీ మండల అధ్యక్షులు జమ్ము రమేష్, మొల్కపురి చిరంజీవి, ఎంపీటీసీ జోగు సైదమ్మ శ్రీనివాస్,నాయకులు గిరిగాని యాదగిరి, మాదగోని వెంకన్న,నిమ్మల సురేష్, అర్జున్,భూపతి వేణు,జెఎన్ కామెస్ట్రీ చైర్మెన్ జమ్ము నగేష్ తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నిడమనూరు

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయితీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మోసాల శ్రీనివాస్ కోరారు. గురువారం మండల కేంద్రంలోనీ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని శాఖపురం పంచాయితీ కార్యదర్శి కిషన్ పై ఎంపిడిఓ ప్రమోద్ కుమార్ కి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కి చెందిన ట్రాక్టర్ నూ ఒక రైస్ మిల్లుకు యాజమాన్యం తో కుమ్మక్కై రైస్ మిల్లు వారికే ట్రాక్టర్ నూ వాడుకునేందుకు సహకరిస్తున్నారని ఆరోపించారు. విదుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ కార్యాలయానికి రాకపోవడం తో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామం లో పారిశుధ్య పనులు చేయక పోవడం తో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు పరిశీలించి అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతీ పత్రం అందజేసిన వారిలో దేవదానం ఇసాక్ వెంకటయ్య ఎసయ్య ఆశీర్వాదం తదితులున్నారు.

జాతీయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ శాంపిల్ సర్వే

- ఆహారం, ఆరోగ్యం, జీవన పరిస్థితుల పై సర్వే చేసిన స్టాటిస్టికల్ అధికారి కొమ్మెర సతీష్ కుమార్

నవతెలంగాణ-పెద్దవూర



జాతీయ గణాంక కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ నుండి వచ్చిన స్టాటిస్టికల్ అధికారులు కొమ్మెర సతీష్ కుమార్, కారంగుల అనూష, పెద్దవూర మండలంలోని బోనూతల, నెరుటివానిగూడెం, తూర్పు పులగుడెం, జవహర్ నవోదయ క్యాంపస్, పోతునూరు రెవెన్యూ గ్రామాల్లో గృహ వినియోగ ఖర్చుల తీరుపై గత నాలుగు రోజులుగా సర్వే నిర్వహించారు. ఈ సర్వే లో భాగం గా పోతునురు గ్రామంలోని 298 కుటుంబాలను, తూర్పు పోలగుడెం, బొనూతల, నవోదయ క్యాంపస్ లో 600 కుటుంబాలను జాబితా చేసి అందులో సంఖ్యాక శాస్త్ర పద్ధతుల ద్వారా కొన్ని కుటుంబాలను విద్యార్హతలు, పని, ఆహారం, ఆరోగ్యం, జీవన విధానం, నీటి సదుపాయం, వంట గ్యాస్, వంట చెరకు, రేషను బియ్యం అందుబాటు, నిత్యావసర ఖర్చులు, వినియోగం , మొదలగు వాటి గూర్చి సర్వే లో తెలుసుకున్నారు.ఈసందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఈ సర్వే లో ఏ వ్యక్తి నుండిగాని, లేదా కుటుంభం నుంచి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచ బడుతున్నట్లు తెలిపారు. ఈసర్వే యొక్క సఫలత పూర్తిగా ప్రజలు ఇచ్చే సమాచారం మధ్య ఆధారపడి ఉంటుందని తెలిపారు. అందుకే ఈయొక్క సర్వేకు వచ్చిన అధికారులకు సరైన, పూర్తి సమాచారం ఇవ్వాలని అన్నారు.దేశ అభివృద్ధి లో భాగంగా పథకముల రూప కల్పన కు బడ్జెట్ కేటాయింపులకు, స్థూల జాతీయఉత్పత్తి గణనకి, తలసరి ఆదాయ గణనకి ఈ సర్వే మూలాధారం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోతునూర్ అంగన్వాడీ టీచర్లు రాయప్రోలు విజయ, బూరుగు కల్పన, బోనోతుల అంగన్వాడీ టీచర్ వరమ్మ , గ్రామ సెక్రెటరీ దత్రు నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాకాల ఎల్లయ్య,కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి వున్నారు.

10 న జవహర్ నవోదయ,9,11 వ తరగతుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ.. ఉత్తమ విద్యా బోధన అందిస్తూ నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపు లోని జవహర్ నవోదయ విద్యాలయం లో 2023-24విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతి,11 వ తరగతిలో ఖాళీగా వున్న సీట్లు భర్తీకి గాను ఈ నెల 10 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగభూషణం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకే రోజు రెండు 9,11వ తరగతి ప్రవేశాలకు పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు.9వ తరగతి ప్రవేశ పరీక్ష నల్గొండ జిల్లా కేంద్రంలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేశామని 1297 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 11తరగతి ప్రవేశాలకు సూర్యాపేట జిల్లా కేంద్రం లో 9 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కు బాలురు 1068, బాలికలు 1058 మంది మొత్తం 2156 మంది విద్యార్థుల ప్రవేశ పరీక్ష రాయనున్నారని తెలిపారు.విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలవద్దకు చేరుకోవాలని తెలిపారు అత్యుత్తమ విద్యా ప్రమాణాలునవోదయ విద్యాలయంలో సీబీఎస్ఈ కూడిన అత్యుత్తమ విద్యా బోధన అందిస్తామని,నిపుణులైన అధ్యాపకులు బోధిన,సువిశాల ప్రాంగణం, ఆహ్లాదకర వాతావరణం, అధునాత కంప్యూటర్ ల్యాబ్, పోషక విలువలతో కూడిన ఆహారం, మానసికోల్లాసానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, ఎన్సీసీ తదితర అంశాలు నవోదయ విద్యాలయ ప్రత్యేకతలు. సీబీఎస్ఈ పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ నవోదయాలు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయన్నారు.

కుక్కల స్వైరవిహారం

- మనుషులు, మూగజీవాలపై దాడి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి మనుషులు, మూగ జీవాలు అనేది లేకుండా దాడులు చేస్తున్నాయి. గ్రామాల్లో శునకాలు అంటేనే బెంబేలెత్తుతున్నారు.పగలు, రాత్రి తేడాలేకుండా సంచరిస్తూ దాడులు చేస్తూ గాయపర్చుతున్నాయి. ప్రధాన రహదారుల్లో, చెత్త డంపింగ్ వద్ద కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల దాడితో వాహనదారులు, పాదచారులు బెదిరిపోతున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.మండలం లోని బట్టుగూడెం, పెద్దవూర, చింతపల్లి పెద్దగూడెం, కొత్తలూరు, గర్నెకుంట, వెల్మగూడెం ఒట్టిపల్లి, చలకుర్తి గ్రామాల్లో కుక్కలు ప్రజలను, చిన్నారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.బట్టుగూడెం లో రాత్రి, పగలు అనే తేడా లేకుండా పదుల సంఖ్యలో కుక్కలు తిరుగు తున్నాయి. ఏ వీధి చూసిన కుక్కల గుంపులే కనిపిస్తున్నాయి.



ఆవు దూడను చంపేసిన కుక్కలు

ఉదయం వాకింగ్ పోయేవారు, ద్విచక్రవాహనాలపై వెళ్లే వారి వెంట పడి తరుము తున్నాయి.గత కొద్దీ రోజుల క్రితం బట్టుగూడెం గ్రామానికి చెందిన గుంటుక కోటిరెడ్డి గొర్ల కొట్టం లో కుక్కలు దాడి చేసి 16 మేకల పై దాడి చేసి చంపేసాయి. ఈ నెల 6 వ తేదీన బట్టుగూడెం కు చెందిన సముద్రాల బాస్కర్ పశువుల కొట్టం లో వారం రోజుల ఆవు దూడ పై దాడిచేసి చంపి తిన్నాయి. దీంతో ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. చిన్నారులపై, వృద్ధులపై కూడా పలుమార్లు దాడి చేసి గాయపరిచి ఆసుపత్రి లో చికిత్స పొందిన ఘటనలు ఉన్నాయని దీంతో



ప్రజల ప్రాణాల మీదకు వస్తోందని మండల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రి వేళల్లో చుక్కలే..

ఉదయం వేళల్లో కంటే రాత్రి వేళల్లో కుక్కలు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. గుంపులు గుంపులుగా సంచరిస్తూ జనాన్ని భయాందోళనకు గురి చేస్తున్నాయి. రాళ్లు తీసుకొని కొట్టినా వెంటపడి తరుముతున్నాయి. అతి కష్టం మీద వాటి బారి నుంచి తప్పించుకుని ఇళ్లకు చేరుకునే సరికి చుక్కలు కనిపిస్తున్నాయని బట్టుగూడెం వాసులు వాపోతున్నారు. కుక్కల దాడిలో పలువురు, గాయపడ్డారని చర్యలు తీసుకోవాలని సంభందిత అధికారులకు ర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కలను పట్టుకొని తీసుకెళ్లాలని కోరుతున్నారు.

-కుక్కల బారి నుంచి రక్షణ కల్పించండి గుంటుక కోటి రెడ్డి(బట్టుగూడెం)

గ్రామం లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. రాళ్లతో కొట్టిన పారి పోకుండా కొడుతున్న వారిపై దాడికి దిగుతున్నాయి. గత నెల క్రితం మేకల మందపై దాడి చేసి 16 మేకలను చంపేసాయి.కుక్కలను పట్టుకెళ్లి వాటి దాడి నుంచి రక్షణ కల్పించాలని అధికారులు స్పందించి కుక్కల బారి నుంచి కాపాడాలి.

-మా ఆవుదూడను కుక్కలు దాడి చేసి చంపాయి సముద్రాల భాస్కర్ (బట్టుగూడెం)

మంగళవారం ఈ నెల 6 మాకొట్టంలో వున్న ఆవు దూడపై కుక్కల గుంపు దాడిచేసి ఈడుచుకొని వెళ్లి చంపి తిన్నాయి. గ్రామస్తులంతం వెంటబడితే వారిపై కూడాదాడి చేస్తున్నాయి. బయటికి వెళదాం అంటే వణికి పోతున్నాము. కుక్కల బెడదనుంచి మా గ్రామన్ని కాపాడాలి.

కాంగ్రెస్ చేతగానితనం వల్లే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు

- మాజీ ఎమ్మెల్యే, చలో నల్లగొండ భువనగిరి కోర్డినేటర్ సుంకె రవిశంకర్

నవతెలంగాణ-భువనగిరి



శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల నల్లగొండకు తీవ్ర నష్టం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, చలో నల్లగొండ భువనగిరి కోర్డినేటర్ సుంకె రవిశంకర్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భువనగిరి నియోజకవర్గం ముఖ్య నేతలతో చలో నల్లగొండ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జెట్టా బాలకృష్ణ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు తదితరులతో కలిసి చలో నల్లగొండ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం సుంకె రవిశంకర్ మాట్లాడారు. కృష్ణా జలాల పంపిణీని కేఆర్ఎంబీకి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించటం వల్ల ఎడమ కాల్వ రైతాంగం మళ్ళీ తిరోగమనం అయ్యేలా పరిస్థితి వచ్చిందని వాపోయారు. చలో నల్లగొండ సభకు భువనగిరి నియోజకవర్గం నుంచి 20 వేల మంది పైగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివెల్లనున్నట్టు తెలిపారు. చలో నల్గొండ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని రేవంత్ యువ సైన్యం నాయకులు వినుకొండ విజయ్ చారి గురువారం అన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకొని చెప్పుతో కొడతా అని చెప్పడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. బాల్క సుమన్ చెప్పిన వాక్యాలు వాపసు తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు క్షమాపణ చెప్పాలని వినుకొండ విజయ్ చారి డిమాండ్ చేశారు.

విద్యార్థులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-బీబీనగర్



మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని మహర్షి హైస్కూల్లోని ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులకు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని జాగృతి పోలీస్ కళాబృందం వారు గురువారం అవగాహన సదస్సు నిర్వహించినారు. సందర్భంగా కళాబృందం ఇంచార్జ్ బి.కృష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అలాగే యువత మద్యానికి బానిసై గంజాయి, డ్రగ్స్ లాంటివి వాటికి బానిలసై తమ జీవితాలను కోల్పోతున్నారని అన్నారు. అనేక నేరాలు, వివిధ చట్టాలపై అవగాహణ కల్పించారు. సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా, భయపడకుండా 100 డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి. మల్లేష్ గౌడ్, ప్రిన్సిపల్ జ్యోతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులందర్నీ పర్మనెంట్ చేయాలి: ఏఐటీయూసీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నం డిమాండ్ చేశారు.గురువారం సిపిఐ కార్యాలయంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా సమాన పనికి సమాన వేతనం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసి ప్రతి కార్మికునికి 26వేల వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపల్ సిబ్బంది సరిపోడంలేదని అధికారులు చర్యలు తీసుకొని సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,బండి జంగమ్మ ,మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్,మున్సిపల్ జిల్లా ఇన్చార్జ్ హరినాధరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు మండల కార్యదర్శి గోపగాని రాజు హరిబాబు అండాలు అయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్ డైరెక్టర్‌గా సింగారం వాసి

నవతెలంగాణ-రాజాపేట

నూతన నిర్మాణ సంస్థలు ఎస్‌కేఎస్ క్రియేషన్స్ అండ్ ప్రసన్న క్రియేషన్స్ పతాకంపై ఇన్నోటివ్ కాన్సెప్ట్‌తో రూపొందనున్న హారర్ థ్రిల్లర్ "తిమిరం"చిత్రం గురువారం ఉదయం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ప్రశాంత్ గురువాన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రాహుల్ అయ్యర్, ప్రసన్న వేణుగోపాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇషా యాదవ్ కథానాయిక. మరియు పల్సర్ బైక్ రమణ ముఖ్యపాత్రలో కనిపించ బోతున్నారు హైదరాబాద్‌లోని పరమేశ్వర రామాలయంలో గురువారం చిత్రీకరణ ప్రారంభమైంది. హీరో, హీరోయిన్‌పై చిత్రీకరించిన ముహుర్తపు సన్నివేశానికి నిర్మాతల్లో ఒకరైన వేణుగోపాల్ స్విచ్చాన్ చేయగా, ప్రముఖ పారిశ్రామిక వేత్త ప్రసాద్ క్లాప్ నిచ్చారు. ఈ సందర్భంగా హీరో, దర్శకుడు ప్రశాంత్ గురువాన మాట్లాడుతూ ఓ ఇన్నోటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న సరికొత్త హారర్ థ్రిల్లర్ ఇదని, కథ మీద నమ్మకంతో నిర్మాతలు ఈ అవకాశం ఇచ్చారని, హీరోగా, దర్శకుడిగా ఇది తన మొదటి చిత్రమని కొత్తదనంతో కూడిన ఈ చిత్రం తప్పకుండా అందరికి నచ్చుతుందనే నమ్మకం వుందని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ మూడ నమ్మకాల మీద నడిచే హారర్ చిత్రమిదని, రెండు షెడ్యూల్‌లో 30 రోజుల్లో చిత్రీకరణ పూర్తిచేస్తామని, వేసవిలో చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. ఈ చిత్రానికి కథ మాటలు స్క్రీన్ప్లే : ప్రశాంత్ గురువాన, సంగీతం: తరుణ్ రానా ప్రతాప్, డీఓపీ: మహేష్, తెలిపారు.

నమిల ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య పరీక్షలు

తెలంగాణ-రాజాపేట



రాజపేట మండలంలోని నెమిలో ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్త్య సంస్థ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎనీ మియా ముక్తభారత్ ప్రోగ్రాం కింద వైద్య పరీక్షలు నిర్వహించారు విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ ఎంత శాతం ఉందో ఈ పరీక్షల్లో తెలిపారు. మొత్తము 38 మంది విద్యార్థులకు గాను నార్మల్గా 18 మైల్డ్ అనీమియా ఏడుగురు మోడ్రేట్ అనీమియా కింద 11 మందిని గుర్తించారు. సివియర్ జీరో ఉండటం వల్ల పట్ల వైద్య సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు .గుర్తించిన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టరు కవిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరెడ్డి డాక్టర్ ప్రశాంత్ ఫార్మసిస్ట్ సంగీత ఏఎన్ఎం అనిత ఉపాధ్యాయులు ప్రసూనకుమారి ,భారతి , బుగ్గారెడ్డి, అసునుద్దిన్, మల్లేషములు పాల్గొన్నారు.

మాసశివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో శ్రీ పంచతయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌యూత్ మాజీ అధ్యక్షులు, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివ స్వాముల బృందం సభ్యులు నల్లమాస బాలరాజ్ గౌడ్, భూష బోయిన నరసింహ యాదవ్, రాగిరి బాల్రాజ్ గౌడ్,నల్లమాసు ప్రసాద్ గౌడ్, రాగిరి పాండు,బోడపాట్ల మోహన్ రెడ్డి, రుక్కి మహేందర్, భూష బోయిన చిన్న నరసింహ, నల్ల మాసు నిఖిల్, ఈర్ల భాస్కర్, భూష బోయిన సాయి, బోడపాట్ల రాజు, గ్రామస్తులు పాశం రామ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గడసందుల మధు, బలుగూరి మధుకర్ రెడ్డి,పాక మహేష్ యాదవ్, నరేందర్, యాదిరెడ్డి, మధు,మహిళలు బోడపట్ల అమృత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన మదర్ డెయిరీ

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బొందుగుల గ్రామంలో మరల కనకయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి మదర్ డైరీ సంస్థ నుంచి మాధవరం శేఖర్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారంవారి కుటుంబాన్ని పరామర్శించి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంగల్ దాసు బుచ్చిలింగం, పయ్యావుల ఎల్లయ్య, బాల్ద శ్రీశైలం,సూపర్వైజర్ కనకయ్య, సిద్ధి ఎల్లయ్య, నాగరాజు మల్లేశం, శంకర్, స్వామి ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయూ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి భాస్కర్ ఆధ్వర్యంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయుల బృందం పిఆర్టియు తెలంగాణ నాయకులు పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి. నాగలక్ష్మి మండల నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి, వెంకన్న, సంపత్, బాల భవాని, అరుణకుమారి, శ్రీనివాసాచారి, నవీన్, చామంతి ఉన్నారు.

బయో మైనింగ్ పనుల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి



గురువారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి భువనగిరి మున్సిపాలిటీ సంబంధించి డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ డి ఆర్ సి సి లో కొనసాగుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త కంపోస్ట్ షెడ్ లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల వెరిఫికేషన్ ను పరిశీలించారు.

అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధిక నిధులు కేటాయించాలని మాజీ సర్పంచ్ గుంటుక ప్రభాకర్‌రెడ్డి గురువారం అన్నారు. అభివృద్ధిలో ఆలేరు వెనుకబాటు గురఅయిందని, విద్య, ఉపాధి, వైద్య పరిశ్రమల ఏర్పాటు జరగాలని కోరారు. మెరుగుపడాలని ఆలేరు మాజీ సర్పంచ్ గుంటుక ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఆలేరు మున్సిపాలిటీలో కౌన్సిలర్లు తమ పంతా మార్చుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.

ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయొద్దు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

అనవసరంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయొద్దు అని మల్లాపురం ఎంపిటిసి కర్రే విజయ వీరయ్య అన్నారు. గురువారం, యాదగిరిగుట్ట మండలం మల్లాపురం, ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మల్లాపురంకు సాంక్షన్ అయిన మెడికల్ కాలేజ్ రద్దు అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి కొన్ని రోజులు అయింది అని, మల్లాపురంలో మెడికల్ కాలేజ్ కు శంకుస్థాపన చేసి, కట్టించి తీరుతామని అన్నారు.

మెడికల్ కళాశాలను తరలించడమేంటి ?

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజి వేరే ప్రాంతానికి తరలించడాన్ని వ్యతిరేకిస్తు భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి జి పద్మజ రాణికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీజేవైఎం జోనల్ ఇంచార్జీ పట్నం కపిల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జిల్లాలోని యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం కోసం అనుమతి కూడా మంజూరు చేసిందన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలకు సరైన వసతులు లేవంటూ.. వెనక్కి తీసుకోవడమేంటని ప్రశ్నించారు. అనంతరం బీజెపి జిల్లా కార్యదర్శి రత్నపురం బలరాం మాట్లాడారు. కళాశాలను తరలిస్తే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు ఉడత భాస్కర్, నాగు వినోద్, రాళ్ల బండి కృష్ణ చారి, కుచ్చుల మహేష్, బూరుగు మణికంఠ, మంగు నరసింహారావు, కట్కుమోజు ఉష కిరణ్‌లు పాల్గొన్నారు.

కొలనుపాకలో అందని మిషన్ భగీరథ నీళ్లు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మండలంలోని కొలనుపాక గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. గ్రామాలలో వారానికి కేవలం రెండు రోజులు మాత్రమే విడుస్తూ ఉండడంతో ప్రజలకు మంచినీరు పూర్తి స్థాయిలో అందడం లేదు. గ్రామంలో సుమారు 9 వేల జనాభా ఉండడంతో మంచినీటి సమస్య మరింత తీవ్రమైంది. 13 వార్డులలో దాదాపు 10 బోరు మోటర్లు ఉన్నాయి. విద్యుత్ బిల్లులు చెల్లించి బోరు మోటర్లు పునరుద్ధరించినట్లయితే మంచినీటి సమస్య తలెత్తదు. మండలంలోని పలు గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది. అమలలో పంపుసెట్లు సైతం సరైన విధంగా వినియోగంలో లేకపోవడంతో మంచినీరు అందడం లేదు. దీనిపై సంబంధిత అధికారులు, సిబ్బందికి సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. ఇలా ఉంటే పరిసరాల పరిశుభ్రత లో భాగంగా ట్యాంకులు కనీసం నెలరోజులు ఒక్కసారైనా శుద్ధి చేయాల్సి ఉంటుంది. కానీ ఆ పరిస్థితి కనబడడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు సరిపడా మంచినీరు అందించాలని కోరుతున్నారు.